

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక :92 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 01-04-2026 పేజీలు :12 వెల :03/-


**పంజాబ్ కష్టంగా..**

గుజరాత్‌పై పంజాబ్ కింగ్స్ గెలుపు



## 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామ సభల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పేర్లను చదివి వినిపిస్తూ పారదర్శకతను పాటించాలని పేర్కొన్నారు. ఆర్థికంగా, సామాజికంగా లబ్ధి పొందిన వారు తమ అనుభవాలను సభల్లో పంచుకోవాలని సూచించారు. ప్రతి నిరుపేదకు పథకాల లబ్ధి చేరేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, రక్షిత మాతృత్వ దినోత్సవం, ఎయిడ్స్ అవగాహన, హోమియోపతి, ఆయుష్, మత్తు పదార్థాల నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

## రాజధానిపై విమర్శలను తిప్పికొట్టండి -పార్టీ శ్రేణులకు బాబు పిలుపు



అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ. 11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు.

## అదానీపై వేదాంత పోరు

**జైప్రకాష్ అసోసియేట్స్ ఆస్తులపై సుప్రీంలో కేసు**




న్యూఢిల్లీ : దిగ్గజ పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, అనిల్ అగర్వాల్ మధ్య వివాదం ముదురుతోంది. సుమారు 4 బిలియన్ డాలర్ల (రూ. 33,000 కోట్లకు పైగా) విలువైన దివాలా ఆస్తుల కోసం సాగుతున్న పోరు ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. దివాలా తీసిన జైప్రకాష్ అసోసియేట్స్‌కు చెందిన సిమెంట్ ప్లాంట్లు, విద్యుత్ కేంద్రాలు, దేశంలోని ఏకైక ఫార్ములా వన్(ఎఫ్1) ట్రాక్‌ను దక్కించుకునే క్రమంలో అదానీ గ్రూప్ గెలిచిన బిడ్‌ను సవాలు చేస్తూ వేదాంత అధినేత అనిల్ అగర్వాల్ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాము 1.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 16,880 కోట్లు) గరిష్ట బిడ్‌ను దాఖలు చేసినప్పటికీ.. కేవలం 1.5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 14వేల కోట్లు) ప్రతిపాదించిన అదానీ గ్రూప్ బిడ్‌లో ముందస్తు నగదు చెల్లింపులు ఎక్కువగా ఉన్నాయన్న కారణంతో వారిని విజేతగా ప్రకటించడాన్ని వేదాంత తప్పుబడుతోంది.

## అధికారుల పనితీరుపై నిరంతర సమీక్ష

**పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట**

**సమీక్షలో సిఎం చంద్రబాబు**




అమరావతి బ్యూరో : ఉన్నతస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగుల వరకూ అందరి పనితీరును నిరంతరం సమీక్షిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. పనితీరు మెరుగ్గా ఉన్నవారిని ప్రోత్సహిస్తామని, పనితీరు సరిగ్గా లేని వారిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని సిఎం పేర్కొన్నారు. మార్పు రాకపోతే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిపాలనలో లోపాలకు చోటు లేకుండా, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

## జూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్ల పంపిణీ



అడ్డాపుశీల వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింద ని, జూన్ నెలాఖరు నాటికి మౌలిక సదుపాయాలు కల్పిం చిన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు.అడ్డాపుశీల వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింద ని, జూన్ నెలాఖరు నాటికి మౌలిక సదుపాయాలు కల్పిం చిన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు. టిడ్కో గృహాల నగదు చెల్లింపుల్లో దళారులను నమ్మిఎవ్వరూ మోసపోవద్దని కోరారు.

## లౌకికవాదం విషయంలో రాజీపడం

**కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్**



తిరువనంతపురం: ఏ దశలోనైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా లౌకికవాదం విషయంలో ఎల్డీఎఫ్ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పునరుద్ఘాటించారు. రువనంతపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్డీఎఫ్ అనుసరిస్తున్న దఢమైన మతతత్వ వ్యతిరేక వైఖరి కారణంగానే గత పదేండ్లుగా కేరళలో మత ఘర్షణలు, హింసకు తావు లేకుండా ప్రశాంతత నెలకొని ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎస్‌డీపీఐ మద్దతును ఎల్డీఎఫ్ కోరిందన్న ఆరోపణలను ముఖ్యమంత్రి పూర్తిగా తిరస్కరించారు. నెమోం నియోజకవర్గంలో ఎస్‌డీపీఐ సహాయాన్ని ఎల్డీఎఫ్ కోరలేదని స్పష్టం చేశారు.

## అమెరికా పర్యటనకు బయలుదేరిన కేటీఆర్



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అమెరికా పర్యటనకు వెళ్లారు. వారం రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం ఉదయం ఆయన అమెరికాకు బయలుదేర్దారు. ఈ పర్యటనలో భాగంగా న్యూయార్క్ నగరంలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించనున్న అత్యున్నత స్థాయి సదస్సులో కేటీఆర్ పాల్గొననున్నారు. అమెరికా పర్యటనలో కేటీఆర్ బిజీగా గడపనున్నారు. "కొలంబియా ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026" బీర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ అంతర్జాతీయ వేదికపై భారతీయ వ్యాపార రంగం, ఆర్థిక సంస్కరణలు, అభివృద్ధి వ్యూహాలపై ఆయన తన అనుభవాలను, అంతర్దృష్టులను పంచుకోనున్నారు.

## ఒప్పందం కుదరకపోతే ఖర్గ్ ద్వీపం స్వాధీనం

**ట్రంప్ తాజా బెదిరింపులు**

**కువైట్ విద్యుత్ ప్లాంట్‌పై ప్రతిదాడిలో భారతీయుడు మృతి**

**ఎన్‌పిటి నుండి వైదొలగడంపై సమీక్షిస్తున్నామన్న ఇరాన్**



వాషింగ్టన్, టెల్ అవీవ్, టెహ్రాన్ : ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోతే ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, చమురు బావులను లక్ష్యంగా చేసుకుని నాశనం చేస్తామని బెదిరించారు. హోర్మూజ్ జలసంధిని తిరిగి తెరవకపోయినా, త్వరలో శాంతి ఒప్పందం కుదుర్చుకోకపోయినా ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం ఖాయమని ప్రకటించారు.

## ఇజ్రాయిల్ పార్లమెంటు ఆమోదం



జెరూసలేం :పాలస్తీనియన్ల పట్ల ఇజ్రాయిల్ చాలా నిరంకుశత్వంగా వ్యవహరిస్తోంది. తన దాడులతో ఎంతోమందిని పొట్టనబెట్టుకున్న నెతన్యాహు ప్రభుత్వం.. ఇప్పుడు తాజాగా పాలస్తీనా ఖైదీల పట్ల మరింత దారుణ వైఖరి ప్రదర్శించింది. పాలస్తీనా ఖైదీలను ఉగ్రవాదుల వంకతో సామూహికంగా మరణశిక్ష విధించేలా ఇజ్రాయిల్ తాజాగా చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టం గత కొన్నేళ్లుగా పార్లమెంటులో ఆమోదం పొందలేదు.

## ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్



ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్ నియామకమయ్యారు.ఈ సంస్థ సీఈవోగా ఉన్న పీటర్ ఎల్బర్స్ ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త సీఈవో కోసం చూసిన సంస్థ.. విల్లీ వాల్ష్‌ను నియమించుకుంది. విల్లీ వాల్ష్ గతంలో బ్రిటీష్ ఎయిర్‌వేస్, ఐఏజీ సంస్థలకు సీఈవోగా పని చేశారు. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ)గా వ్యవహరిస్తున్నారు.

## లక్ష మార్క్ ఆశలు ఆవిరి



ముంబయి : స్టాక్ మార్కెట్లలో లాభాల పంట పండుతుందని ఆశించిన ఇన్వెస్టర్లకు గతేడాది కోలుకోని దెబ్బ తీసింది. గడిచిన ఏడాది కాలంగా అంతర్జాతీయ యుద్ధ మేఘాలు, ముడి చమురు సెగలు, రూపాయి పతనం, దేశీయ వృద్ధి రేటుపై అనుమానాలు, భయాలు వంటి ముప్పేట దాడులతో దలాల్ స్ట్రీట్ అతలాకుతలమైంది.

పల్లె వెలుగు

బుధవారం 01/04/2026

## మూల పెద్దమ్మ భక్తులకుఉచిత మజ్జిగ పంపిణీ

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



నంద్యాల జిల్లా గడివేముల మండలంశ్రీ శ్రీ మూల పెద్దమ్మ దేవస్థానం నందు మంగళవారం నాడు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు దేశం నారాయణరెడ్డి, మూల పెద్దమ్మ దేవస్థానం చైర్మన్ దేశం రమణారెడ్డి, టిడిపి నాయకులు దేశం కృష్ణారెడ్డి, పాణ్యం మార్కెట్ యార్డ్ మెంబర్ రమణారెడ్డి, టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి ఆలయానికి వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవికాలంలో వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడంతో వచ్చిన భక్తులు దాతలకు అభినందించారు. మంగళవారం కావడంతో వేసవి ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ లాంటి అసౌకర్యాలకు గురికాకుండా భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు మరియు భక్తులకు అమ్మవారిని దర్శించుకోవడానికి క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ వారు పోలీసు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## ఉజ్జయినిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని క్షిప్రానది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాలేశ్వరునికి, మహంకాళి అమ్మవార్లకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు విశేష పూజలు చేశారు. ఇక్కడ ప్రతి 12 ఏళ్లకు కుంభమేళా (సింహస్థ) జరుగుతుందని, ఉజ్జయిని చారిత్రాత్మక కేంద్రం, మోక్షదాయిని నగరమని పిలువబడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు అన్నారు.

## ప్రభుత్వం మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటం 2400కు కొనుగోలు చేయాలి**





**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మార్చి 31 )**

మండలంలోని (ఆర్.ఎస్) రంగాపురం, అంబాపురం గ్రామాలలో రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్న రైతులను రైతు సంఘం నాయకులు కలవడం జరిగింది.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిచి, ప్రభుత్వం ప్రకటించిన 2400 మద్దతు ధరకు, రైతు పండించిన మొత్తం పంటను కొనుగోలు చేయాలని రైతుసంఘం మండల కార్యదర్శి రామమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి రామమోహన్ మాట్లాడుతూ మండలంలో దాదాపు అన్ని గ్రామాలలో అధికశతం మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని, రైతులందరూ సన్నా చిన్నకారు రైతులు కావడంతో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యాపారుల నుండి అప్పులు తీసుకొచ్చి పంట పండించడం జరిగింది. అదేవిధంగా మిగతా పంటలు దిగుబడి తగ్గడం మరియు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల మొక్కజొన్న సాగుకు రైతులు అధిక ప్రాధాన్యతనిచ్చి సాగు చేయడం జరిగిందన్నారు. తీరా పంట చేతికి వస్తున్న తరుణంలో ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలు తెరవకపోవడం వల్ల, రైతులు తమ కుటుంబ అవసరాల కోసం ప్రైవేటు దళారులకు 1500-- 1700 మధ్య అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఈ రకంగా దాదాపుగా క్వింటాకు 700 రూపాయలు నష్టపోతున్నారు. దీనివల్ల రైతులు మరింత అప్పుల భారాలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరచి మద్దతు ధరకు పంటను కొని రైతులను ఆదుకొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లేకుంటే రైతులు ఆగ్రహానికి ప్రభుత్వం గురి కావలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎ. ఎ మద్దిలేటిస్వామి, గౌరవ అధ్యక్షులు లు నీలి వెంకట కిష్టన్న, రైతుసంఘశీ నాయకులు బాలశేఖర్, రైతులు గొర్లగుట్ట తిరుపలు, రాముడు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుంతనాల, బి.శివరామపురం గ్రామలలో సి.సి. రోడ్లను ప్రారంభించిన మంత్రి ఫరూక్







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల మండలం గుంతనాల, బి.శివరామపురం గ్రామలలో అభివృద్ధి పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. గుంతనాల, బి.శివరామపురం గ్రామలలో నూతనంగా నిర్మించిన సి.సి. రోడ్లను మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధియే రాష్ట్ర అభివృద్ధి అని, ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు . గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుంతనాల మరియు బి.శివరామపురం గ్రామలలో నిర్మించిన సి.సి. రోడ్డు వల్ల స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగుతాయని, రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు కులమతాలకు అతీతంగా అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని, అధికార యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన అధికారులు, గ్రామ పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంతనాల సర్పంచ్ ఎం. నాగలక్ష్మి, గుంతనాల గ్రామ టిడిపి ఇంచార్జి నాగేశ్వరరావు, మిట్నాల ఎంపీటీసీ చిలుకూరి సుజాత, కేసీ కెనాల్ నీటి సంఘాల అధ్యక్షులు చిలుకూరి రవిబాబు, టిడిపి నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గుంతనాల ఆనందరావు, ప్రదీప్ రెడ్డి, మిద్దె హుస్సేన్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కాపురం మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి








**పల్లె వెలుగు మార్కాపురం.**

మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి పొదిలి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ చేపట్టి వార్డులలో మురుగు కాలువల పూడికతీత కార్యక్రమం చేపట్టాలని ప్రత్యేకంగా ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లి టార్గెట్ పెట్టుకొని మున్సిపల్ సిబ్బంది పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమలకు ఊతం - రూ.97 లక్షల రాయితీలకు ఆమోదం







**12 పరిశ్రమల యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఉత్పాదన, సేవా రంగాల్లో 12 యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ టి సి) సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డి ఆర్ డి ఏ పి డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 868 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 846 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 22 దరఖాస్తులను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీలు, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీలు, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 12 పరిశ్రమల యూనిట్లకు మొత్తం రూ. 97.08 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. జిల్లాలో నూతనంగా ఆమోదం పొందిన 19 ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర అవగాహన కలిగి, భూసంబంధిత సమస్యలు, నీటి వనరులకు సంబంధించిన అడ్డంకులు వంటి అంశాలను విశ్లేషించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎన్ ఈ డి సి ఏ పి తో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాజెక్టులో ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే జాయింట్ కలెక్టర్‌కు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల మేనేజర్‌కు సూచించారు. జిల్లాలోని 44 విభాగాల్లో 12 విభాగాల పనితీరు నిరుత్సాహకరంగా ఉన్న నేపథ్యంలో, వాటి పనితీరును మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఈ ఆర్థిక సంవత్సరానికి 260 మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు కేవలం 90 మందికి మాత్రమే శిక్షణ పూర్తయినట్లు వెల్లడైందని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం విశ్వకర్మ పథకం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. శిక్షణ కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందాల్సిన టూల్ కిట్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు 3,662 మందికి శిక్షణ పూర్తవగా, సుమారు 7,000 మందికి పైగా అభ్యర్థులు ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోబ్లర్ (చెప్పులు కుట్టే వారు), గోల్డ్‌స్మిత్ (బంగారు పనివారు) విభాగాలకు మాత్రమే రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో పనిచేసిన 9 ప్రైవేట్ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర నివేదికను 3 రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం ఎంఎస్ఎంఈల సంఖ్య, మండల వారీగా ఎంఎస్ఎంఈలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వివరాలు, ఆన్‌లైన్ రిపోర్టులు మరియు పెండింగ్ స్థితిగతులపై పూర్తి సమాచారం వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# సేవాపథంలో ఎం. కృష్ణాపురం మార్గదర్శులు దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి లను అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





పల్లె వెలుగు నంద్యాల గోస్పాడు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడడం చాలా సంతోషంగా ఉందన్న దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి. గ్రామస్తులకు అండగా ఉంటూ 'బంగారు కుటుంబాలు'గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం :- దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి.
నంద్యాల నియోజకవర్గం, గోస్పాడు మండలం, ఎం. కృష్ణాపురం గ్రామానికి చెందిన లేట్ దండే రంగారెడ్డి కుమారులు ప్రముఖ సామాజిక కార్యకర్తలు, పీ4 మార్గదర్శులు దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి లను రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు. మంగళవారం నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వారు మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్ నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి గ్రామంలో తాము చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించిన నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్ , జిల్లా మంత్రి ఫరూక్, గ్రామాభివృద్ధిలో వారు చూపిస్తున్న చొరవను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) కార్యక్రమం తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. గ్రామంలో నీటి కొరతను నివారించి, ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పింఛన్లు అందని నిరుపేదలను గుర్తించి, సొంత నిధులతో నెలకు రూ. 2,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతి కోసం ప్రతి గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల కోసం రూ. 5,000, ఆడపిల్లల వివాహాలకు రూ. 10,000 సహాయం అందిస్తున్నామన్నారు. ఒంటరిగా ఉంటున్న వృద్ధులకు భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు హైదరాబాద్ వంటి నగరాల్లో ఉపాధి అవకాశాలు లభించేలా సహకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఫరూక్ ప్రోత్సాహంతో గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. మా సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్ , జిల్లా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి , నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ,జాయింట్ కలెక్టర్ కార్తీక్ స్వయంగా గుర్తించి అభినందించడం మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని వారు తెలిపారు . ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) స్ఫూర్తిని ఎం. కృష్ణాపురం గ్రామంలో దండే రవీంద్రనాథ్ రెడ్డి , దండే రంగ శేఖర్ రెడ్డి లు నిజం చేసి చూపిస్తున్నారని . ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలతో పాటు, సమాజం పట్ల బాధ్యతతో సొంత నిధులను వెచ్చించి పేద ప్రజలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దాలనే వారి సంకల్పం మిగతా వారికి మార్గదర్శకమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పింఛన్లు అందని వారికి ఆర్థిక సాయం చేయడం, విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడటం, అంత్యక్రియలు మరియు వివాహాలకు సాయం అందించడం వంటి కార్యక్రమాలు వారి మానవత్వాన్ని చాటుతున్నాయని . ఇలాంటి సేవా గుణం కలిగిన వ్యక్తులకు ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఫరూక్ తెలిపారు.

# చెంచుగూడెం లో నెరవేరుతున్న కలెక్టర్ లక్ష్యం






బండి ఆత్మ కూరు పల్లె వెలుగు మార్చి 31:

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమల్లకుంట చెంచుగూడెంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేపడుతున్న అభివృద్ధి పనులు లక్ష్యసాధన దిశలో పరుగులు పెడుతూ ఉన్నాయి. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ (పి 4) ద్వారా అతి పేద కుటుంబాలను గుర్తించి అటువంటి వారిని అభివృద్ధి పథం వైపు తీసుకొని రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు.పి 4 ద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతవాసులు ఇతరులకు మార్గదర్శకం కావాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసే బాధ్యత ఆయా జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమల్లకుంట చెంచుగూడెంను దత్తత తీసుకున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. గత ఏడాది జూలై 17న చెంచుగూడెం ను సందర్శించి దత్తత తీసుకున్న విషయాన్ని ప్రకటించారు. కలెక్టర్ చెంచుగూడెం కు రాకముందు ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో సర్వే చేయించారు. గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గిరిజనులంతా సారామానుకుంటేనే మీ జీవితాలు బాగుపడతాయంటూ వారికి అవగాహన కల్పించారు. 45 చెంచు కుటుంబాలకు రెడ్ క్రాస్ ఐటీడీఏ తరపున వంట సామాన్లు బెడ్ షీట్లు టాలిన్ పట్టలను ప్రారంభంలోనే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు గిరిజనులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. చెంచుగూడెంలో దేవాలయం శిథిలం అయిపోయిందని దానిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్ల తరబడి నుండి తాము భూములను సాగు చేసు కుంటున్నామని వాటిని ఆన్లైన్లో నమోదు చేయించి పాసుబుక్కులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. గూడెంలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని ఓవర్ హెడ్ ట్యాంకును కూడా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. గూడెంలో సమస్యలన్నీ తీర్చేందుకు తాను కృషి చేస్తారని కలెక్టర్ వారికి ఇచ్చిన హామీ మేరకు గత ఏడాది డిసెంబర్ 21న తిరిగి గూడెంలో పర్యటించారు. గిరిజనుల విజ్ఞప్తి మేరకు పాడు బడిన దేవాలయాన్ని పునరుద్ధరించి ప్రత్యేకంగా పూజ నిర్వహించారు. 32 మంది గిరిజన కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. నాయకులు అప్పట్లో సంత జూటూరు నుండి లింగాపురం వరకు ఉన్న రోడ్డును మరమ్మతు చేయించాలన్న విజ్ఞప్తి మేరకు సిఎస్ఆర్ గ్రాంట్ కింద 14.5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిఫారసు మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోడ్డు ను నిర్మించేందుకుగాను 20 లక్షల రూపాయల విధులను కూడా మంజూరు చేయించారు. తిరిగి రెండు రోజుల క్రితం కలెక్టర్ రాజకుమారి గనియ చెంచుగూడెం ను సందర్శించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కూడా పాలుపంచుకున్నారు. గూడెంలో ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. లక్షల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ను సైతం ప్రారంభించారు. 26 మంది గిరిజనులకు పక్క గృహాలు నిర్మించి అట్టహాసంగా వాటిని ప్రారంభించి గిరిజన దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించారు. గిరిజన గూడెంలో అంగన్వాడీ కేంద్ర నిర్మాణంతో పాటు, మరికొన్ని చిన్న సమస్యలను కూడా పరిష్కరించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారు. కలెక్టర్ చెంచుగూడెంను దత్తత తీసుకున్న కారణంగా గిరిజన కుటుంబాలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాయి. కలెక్టర్ చొరవతోనే తమ గూడెంలో అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ సేవలను గిరిజనులు కొనియాడుతున్నారు. చెంచు గూడెంలో అభివృద్ధి పనులు జరిగేందుకుగాను రెవిన్యూ, పంచాయతీరాజ్, రక్షిత గ్రామీణ నీటిపారుదల శాఖ, ఐటిడిఏ, హౌసింగ్ శాఖకు చెందిన అధికారులు తమ వంతు పాత్ర ను పోషించారు. చెంచు గూడెం అభివృద్ధి విషయంలో జి సి పాలెం సర్పంచ్ కంచెర్ల శోభారాణి తో పాటు ఆమె భర్త కంచర్ల లింగారెడ్డి సంపూర్ణ సహకారం అందించారు.కలెక్టర్ కృషితో చెంచు గూడెంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆశిద్దాం.

# అనాథ,సెమి ఆనాథ విద్యార్థుల వివరాలు సేకరణ

కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ అబిదాబేగం.








బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మార్చి 31):-

బేతంచెర్ల మండలంలోని (ఆర్.ఎస్) రంగాపురం, రహిమాన్ పురం,, గుటుపల్లె,హుసేనాపురం గ్రామాలలో ఎంపీపీ పాఠశాలలోనిఆనాథ, సెమీ ఆనాథ విద్యార్థుల వివరాలనుసేకరించి 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం చివరి తేదీ 1-04-2026కావున కేజీబివి పాఠశాల సిబ్బంది తో క్యాన్వాస్ నిర్వహించమని,పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అభిదాబెగ్గం ప్రకటనలో తెలిపారు.

# నక్కవాగులపల్లిలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి




పల్లె వెలుగు -డోన్ మార్చి 31

డోన్ మండలంలోని నక్కవాగులపల్లి గ్రామంలో చిన్నారుల సంక్షేమం కోసం నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని మంగళవారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన అక్కడ ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..అభివృద్ధి అంటే కేవలం సిమెంట్, ఇనుముతో కూడిన నిర్మాణాలు మాత్రమే కాదని, రాబోయే తరాల పిల్లల భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడమే నిజమైన అభివృద్ధి అని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను అందించేందుకు ఈ నూతన భవనం ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కవాగులపల్లి గ్రామంలోని ప్రతి చిన్నారికి ఉన్నత స్థాయి సేవలు అందేలా, కేంద్రానికి అవసరమైన అన్ని రకాల అదనపు సదుపాయాలను కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, వెంకటరమణ గౌడ్, శ్రీనివాసులు, సిడిపిఓ శంషాద్ బేగం స్థానిక టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు మద్దతివ్వండి

కాజీపేట, మార్చి 31 : పల్లె వెలుగు



కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్ హోదా కల్పించేందుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు వినతి పత్రం సమర్పించారు. కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్ హోదా కల్పించేందుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు కాజీపేట రైల్వే డివిజన్ స్థాయి పెంపు కోసం ఉన్న వనరులను వివరించారు. ఉత్తర, దక్షిణ భారతానికి ముఖ్య ద్వా రంగా, సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోనే రెండో అతిపెద్ద స్టేషన్‌గా కాజీపేట జంక్షన్ ఉందన్నారు.తెలంగాణ పర్యాటకం కాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలో బొగ్గు, సిమెంట్, గ్రానైట్, సున్నపురాయి తదితర వాణిజ్య రవాణాతో సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌కు కాజీపేట నుంచి అన్ని విధాలా అధిక ఆర్థిక రా బడి వస్తున్నదని తెలిపారు. విజయవాడ సెక్షన్‌లో, కాజీపేట నుంచి మధిర, మణుగూరు, జగ్గయ్యపేట వరకు, బలార్ష రైల్వే సెక్షన్‌లో కాజీపేట నుంచి మణిఘర్, ఫందర్‌ఫాణి, ఎల్ఎన్‌టీ సైడింగ్, పెద్దపల్లి నుంచి నిజామాబాద్ వరకు, సికింద్రాబాద్ సెక్షన్‌లో కాజీపేట నుంచి ఆలేర్ వరకు కావాల్సిన విశాల రైల్వే విస్తీర్ణం ఉందన్నారు.

# డోన్ నియోజకవర్గానికి శాశ్వత నీటి పరిష్కారం



**పల్లె వెలుగు -ప్యాపిలి**

కౌలుపల్లెలో ఇంటింటికీ కొళాయిలు.. రూ. 50 కోట్లతో భారీ సాగునీటి ప్రణాళిక. ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ధీమా.. అధికారులతో కలిసి పనుల సమీక్ష. నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రధాన లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కౌలుపల్లె గ్రామంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.రూ.50 కోట్లతో సాగునీటి ప్రాజెక్టు గ్రామాల్లో పశుగ్రాసం, సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. లక్ష జీవాలకు లబ్ధి: ఆవుకు రిజర్వాయర్ నుండి చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రాంతా లకు గుంటలను, గెలవలను నింపడానికి రూ. 50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలోని లక్షకు పైగా జీవాలకు తాగునీరు అందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో రూ. 7 లక్షలతో ఇంటింటికీ కొళాయిలు వేశామని, వచ్చే ఏప్రిల్ నెలాఖరు నాటికి గోరుకల్లు రిజర్వాయర్ నీరు అందుతుందని హామీ ఇచ్చారు. డోన్‌కు మైనింగ్ కాలేజీ.. పేదలకు ఇళ్ల పట్టాలు: ఇటీవల ఇన్చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో ముఖ్యమంత్రితో జరిగిన భేటీలో డోన్ ప్రాంత యువత భవిష్యత్తు కోసం నియోజకవర్గానికి మైనింగ్ కాలేజీని మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 1.5 సెంటు స్థలాన్ని ఇస్తున్నట్లు వివరించారు. రాజకీయ విమర్శలపై ఘాటు స్పందన: గ్రామాల్లో వైకాపా నాయకులు ప్రజలను భయపెడుతున్నారని, అటువంటి బెదిరింపులకు ఎవరూ లొంగాల్సిన అవసరం లేదని కోట్ల హెచ్చరించారు. "వైకాపా నాయకులు 'సై' అంటే మేము కూడా 'సై' అనడానికి సిద్ధం. వాళ్ల ప్రభుత్వం మళ్ళీ వస్తుందని వారు పగటి కలలు కంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు" అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రమేష్ రెడ్డి, ఏఈ మనోహర్ పాల్గొన్నారు.

# కౌలుపల్లిలో త్రాగునీటి పైపులైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి





**పల్లె వెలుగు -ప్యాపిలి**

మండల పరిధిలోని కౌలుపల్లి గ్రామంలో ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. మంగళవారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి పైపులైన్‌ను డోన్ నియోజకవర్గ ఎమ్మెల్లే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి తో పాటు యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ప్రజల ముంగిటకే స్వచ్ఛమైన జలం ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంఅని కలుషిత నీరు వల్ల వచ్చే వ్యాధుల నుండి ప్రజల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాల కల్పనకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పైపులైన్ ప్రారంభంతో తమ నీటి కష్టాలు తీరాయంటూ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు రాఘవేంద్ర రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్,స్థానిక నాయకులు 7 పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో ముగిసిన స్పోర్ట్స్

**హనుమకొండ చౌరస్తా, మార్చి 31: పల్లె వెలుగు**



హనుమకొండ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్స్‌సెలక్షన్స్‌మంగళవారం ముగిశాయి. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ ఎంపికల్లో మొత్తం 55 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపిక ప్రక్రియను ఇంచార్జి డీవైఎస్వో శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించారు. ఇందులో ఎంపికైన విద్యార్థులు ఈనెల 27 నుంచి హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఎంపికల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఏ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల: విద్యా రంగంలో అంజద్ బాషా సిద్ధిఖీ సేవలు చిరస్మరణీయం










**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని ఎన్.జి.ఓ. కాలనీలో గల ఖలీల్ సిద్ధిఖీ ఎయిడెడ్ హైస్కూల్లో ఉర్దూ మున్షీగా సుదీర్ఘ కాలం సేవలందించిన అంజద్ బాషా సిద్ధిఖీ పదవీ విరమణ మహోత్సవం మంగళవారం పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా జరిగింది. 37 ఏళ్ల పాటు విద్యాబోధనతో పాటు సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషిని కొనియాడుతూ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మరియు వివిధ సంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అంజద్ బాషా సిద్ధిఖీ నవంబర్ 01, 1989 నుండి మార్చి 31, 2026 వరకు దాదాపు 37 సంవత్సరాల పాటు నిరంతరాయంగా విద్యా సేవలు అందించారు. వీరి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, "డాక్టర్ అబ్దుల్ హక్ స్మారక అవార్డు" తో గౌరవించింది. కేవలం ఉపాధ్యాయునిగానే కాకుండా, నంద్యాల జిల్లా ఇమాముల సంఘం మరియు మైనారిటీ సంఘాల సంస్కర్తగా సామాజికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పేద ముస్లిం మహిళలకు ఉచిత వివాహాలు జరిపించడం, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజర్ & కరస్పాండెంట్ ముస్తాక్ మహమ్మద్ సిద్ధిఖీ మరియు ప్రధానోపాధ్యాయులు కే.ఎం. ఫసిహుద్దీన్ సిద్ధిఖీ మాట్లాడుతూ.. అంజద్ బాషా తమ విజ్ఞానాన్ని, అనుభవాన్ని ఇన్నేళ్లపాటు విద్యార్థులకు పంచడం అభినందనీయమని కొనియాడారు. క్రమశిక్షణకు, అంకితభావానికి ఆయన నిలువుటద్దమని, ఆయన పదవీ విరమణ అనంతర జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంజద్ బాషా సిద్ధిఖీ ని దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# చేయి చేయి కలిపి గ్రామాభివృద్ధికి శ్రీకారం







**ఐకమత్యమే మహాబలం అంటున్న యువకులు**

**దొర్నిపాడు మార్చి 31 పల్లె వెలుగు న్యూస్**

ఐకమత్యమే మహాబలం అని నిరూపించేందుకే దొర్నిపాడు మండలంలోని అమ్మిరెడ్డి నగరం గ్రామానికి చెందిన యువకులు చక్రవర్తి నాయుడు ముప్పేకృష్ణారెడ్డి, సత్యనారాయణ భాస్కర్ రెడ్డి,కుల మత రాజకీయాలకు అతీతంగా చేయి చేయి కలిపి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు, సుమారు 75 సంవత్సరాల క్రితం ఒంగోలు నెల్లూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుండి కేవలం 15 కుటుంబాలు వలస వచ్చి జీవనాన్ని కొనసాగించారు, వలసవచ్చిన వీరికి మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి అనే పెద్దాయన ఆశ్రయం ఇచ్చి వారి డబ్బులను వృధా కాకుండా దాచి ఉంచి పొలాలను కొనుగోలు చేయించి ఇచ్చాడు, పెద్దాయన అమ్మిరెడ్డి ఆశ్రయం ఇచ్చి ఆదుకున్నందుకు అమ్మిరెడ్డి జ్ఞాపకార్థంగా గ్రామానికి పెద్దాయన పేరు పెట్టుకున్నామని ప్రస్తుతం గ్రామంలో నివాసం ఉన్న కుటుంబ పెద్దలు, ప్రజలు చెబుతున్నారు కొనుగోలు చేసిన పొలాలలో వరి సాగుచేసుకుంటూ పంటలు బాగా పండించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు, గ్రామానికి చెందిన పెద్దలు కోదండరామయ్య వీరారెడ్డి, గోపాల్ రెడ్డి, యువకులు చక్రవర్తి నాయుడు, నరసారెడ్డి సత్యనారాయణ గ్రామానికి చెందిన తదితరులు మాట్లాడుతూ గ్రామం ఏర్పాటైనప్పుడు తాగునీటి కొరకు నీటి కుంటఏర్పాటు చేసుకొని అందులోని నీటిని వాడుకుంటూ ఇతర పనులకు ఉపయోగించుకునే వారమన్నారు కాలక్రమేనా బోర్లు, వాటర్ ప్లాంట్ లు రావడంతో కుంట పూడికతో నిండిపోయిదుర్వాసన రావడంతో ప్రజలు అంటూ రోగాల బారిన పడకుండా ఉండేందుకు యువకులంతా కలిసి కుంటనుశుభ్రం చేసుకుని కుంట చుట్టు బండలతో రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు, ప్రభుత్వం అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీల ఏర్పాటు చేయడంతో పాటు కుంట మరమంతులకు అవసరమైన నిధులను కేటాయిస్తే మరింత గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని గ్రామ ప్రజలు అంటున్నారు.

# మహిళా సాధికారతకు 'శిల్పా' భరోసా







**217 మంది మహిళలకు 35 లక్షల 51 వేల రూపాయల రుణాల పంపిణీ.**

**శిల్ప నాగిని రవిసింగారెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాలలో మహిళా శక్తికి ఆర్థిక చేయూతనిస్తోంది శిల్పా మహిళా సహకార్ బ్యాంక్. పేదింటి మహిళలు స్వయం ఉపాధిలో రాణించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఈ బ్యాంక్ అడుగులు వేస్తోంది. తాజాగా ఆర్థిక సంవత్సర ముగింపు సందర్భంగా 217 మంది మహిళలకు 35 లక్షల 51 వేల రూపాయల రుణాలను బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పంపిణీ చేశారు. మహిళా స్వయం శక్తికి నంద్యాల శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చిరునామాగా మారుతోంది. పేద మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా ఈ బ్యాంక్ గత 13 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఆర్థిక సంవత్సర ముగింపు వేళ, బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి చేతుల మీదుగా భారీగా రుణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ కేవలం మహిళల కోసమే ఈ బ్యాంక్ నడుస్తోందని తెలిపారు. వేలాది మంది మహిళలు ఈ రుణాలతో స్వయం ఉపాధి పొంది, తమ కుటుంబాలకు అండగా నిలవడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెల నుండి 5 వేల నుండి 25 వేల వరకు రుణ పరిమితిని పెంచినట్లు ప్రకటించారు, అలాగే భవిష్యత్తులో లక్ష రూపాయల వరకు పెంచేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు."మహిళలు ఒక ప్రణాళికాబద్ధంగా పొదుపు చేసుకోవాలని, ఉన్న వనరులతోనే ప్రగతి సాధించాలన్నారు. పేదింటి మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనేదే మా ఆశయం అని అందుకే అతి తక్కువ వడ్డీకే ఈ రుణాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, లక్ష్మీనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు. రుణాల అందుకున్న మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రుద్రవరం ఆదర్శ విద్యార్థుల విశేష ప్రతిభ -ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు



9 మంది విద్యార్థులకు జేఈఈ, నీట్, ఈఏపి సెట్ ప్రభుత్వ కోచింగ్.

ఇంటర్ మొదటి సంవత్సరం ఆన్లైన్ ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల..

రుద్రవరం. పల్లె వెలుగు :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జే.డి. తహెరా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక జేఈఈ, నీట్, ఈఏపి సెట్ కోచింగ్ కి రుద్రవరం మోడల్ స్కూల్‌కు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కోచింగ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు నిర్వహించబడనుంది. ఆన్‌లైన్ పరీక్ష ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయగా రుద్రవరం మోడల్ పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఆయన అన్నారు. 100 మంది విద్యార్థులకు ఈ ప్రత్యేక శిక్షణ మన జిల్లాలోని డోన్ కేంద్రంలో నిర్వహించబడుతోంది. ఇందులో జేఈఈ కోచింగ్‌కు 50 మంది, నీట్ కోచింగ్‌కు 50 మంది విద్యార్థులకు శిక్షణ అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు నాణ్యమైన బోధన అందించడంతో పాటు, సమగ్ర స్టడీ మెటీరియల్, రోజువారీ పరీక్షలు, వారాంత పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నారు. అదేవిధంగా, ఈ కోచింగ్ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతూ, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన వసతి సౌకర్యం కల్పించబడుతుంది. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ ఈ కార్యక్రమం ద్వారా అందించబడుతోంది. విద్యార్థుల భవిష్యత్ విజయానికి ఇది బలమైన పునాది అవుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, జే.డి. తహెరా సుల్తానా ఏ. ఏం.ఓ లు అందరికీ ,జిల్లా అధికారులు, డిప్యూటీ అధికారీ, మండల విద్యా శాఖ అధికారులు,స్కూల్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ , కమిటీ సభ్యులు, లోకల్ లీడర్స్, సంబంధిత అధికారులకు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అందరూ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ ఆన్లైన్ మొదలు పెట్టడం జరిగింది, కావున 10 వ తరగతి పరీక్షలు రాస్తూ ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఆన్లైన్ ద్వారా త్వరగా అప్లై చేసుకోవాలన్నారు. ప్రభుత్వ బడి లో చేర్పించండి.ఇంత మంచి సదవకాశం వినియోగించుకో గలరు అని అన్నారు.

# కంబగిరి స్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు





పల్లె వెలుగు -ప్యాపిలి

భక్తి, ఆధ్యాత్మిక శోభతో కూడిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగానే అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ వాతావరణం పండగ శోభతో కళకళలాడుతూ, భక్తుల రాకతో కొండల ప్రాంతం సందడిగా మారింది. అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి శఠారి, తీర్థప్రసాదాలు అందజేయగా, అనంతరం అభిషేకం, అర్చన, మహానైవేద్యం వంటి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, సుభిక్షం, వ్యవసాయాభివృద్ధి, యువతకు మరిన్ని అవకాశాలు కలగాలని కంబగిరి స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రాంత ప్రజల భక్తి, విశ్వాసానికి కంబగిరి స్వామి ఆలయం ఆధ్యాత్మిక ఆధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులతో ఆయన చర్చించారు. భక్తులకు అవసరమైన రోడ్డు మెరుగుదల, పార్కింగ్ సదుపాయం, త్రాగునీరు, విద్యుత్, విశ్రాంతి మండపాలు వంటి సౌకర్యాలను మరింత విస్తరించేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా సౌకర్యాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించినట్లు తెలిపారు. డోన్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే చూపుతున్న శ్రద్ధ, ఆధ్యాత్మిక క్షేత్రాల పట్ల గౌరవం ప్రజల్లో విశేష ఆదరణను సంపాదించుకుంటున్నాయి. బ్రహ్మోత్సవాల వైభవం నడుమ కంబగిరి స్వామిని దర్శించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించిన ఎమ్మెల్యే ఈ పర్యటన స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో లక్ష్మ సాగరం లక్ష్మిరెడ్డి, అర్జున్ రెడ్డి, నేరేడుచర్ల వెంకటేష్, ఆలీబాబా పరమేష్,శ్రీరాములు, కాంతారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారంలో నాణ్యత పెంచి ప్రజా సంతృప్తిని మెరుగుపరచాలి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లాలో భూసంబంధిత సమస్యలను నాణ్యతతో, పారదర్శకంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతిలోని భూపరిపాలన ప్రధాన కార్యాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూసంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా నుంచి ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, సర్వే ఏడీ శ్రీరాం మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర



ప్రభుత్వం భూసమస్యల సమగ్ర పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే పరిష్కరించిన భూసంబంధిత అర్జీలపై లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను సేకరించి, వారి సంతృప్తి స్థాయిని అంచనా వేయాలని సూచించారు. ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తమైతే, వాటిని మరింత సమర్థవంతంగా పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న 'రెవెన్యూ క్లినిక్' ద్వారా ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలను మెరుగుపరచాలని సూచించారు. అంతకుముందు భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, ఐవీఆర్ఎస్ ( ఐ వి ఆర్ ఎస్) ద్వారా పొందుతున్న ప్రజా స్పందనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన అభిప్రాయాలను విశ్లేషించి సేవల నాణ్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.

# గర్నికం దళిత కాలనీకి మంచినీరు సమస్య పరిష్కారం చేయాలి

తాగునీరివ్వండయ్యా

ఖాళీ బిందెలతో దళిత మహిళలు ఆందోళన



రావికమతం (అనకాపల్లి) : పల్లె వెలుగు

'కొళాయిలు నిర్మించారు కానీ మంచినీరు రావడం లేదు' అంటూ దళిత కాలనీవాసులు వాపోతున్నారు. మంగళవారం వారంతా ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. అనకాపల్లి జిల్లా రావికతం మండలం కేంద్రానికి అర కిలోమీటర్ దూరంలో దళిత కాలనీ ఉంది. ఈ కాలనీలో 30 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. మూడు సంవత్సరాల క్రితం జల జీవన్ మెషిన్ ద్వారా మంచినీటి కోసం ఇంటింటి కుళాయిల నిర్మాణం చేపట్టారు కానీ ఇంతవరకు కుళాయిలకు నీరు ఇవ్వలేదు.. కొళాయిలు దిష్టిబొమ్మల్లాగా ఇంటి ముందున్నాయే తప్ప నీరు రావడం లేదు. కాలనీలో పిల్లలు మంచినీటి కోసం అల్లాడుతున్నారు. మూడు చేతి బోర్లు ఉన్నాయి. వాటిలో రెండు బోర్లు పనిచేయడం లేదు. రెండు గంటలపాటు బోరును కొడితే గాని నీరు రావడం లేదు. దీనివల్ల వృద్ధులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీటి కోసం రోజువారి కూలి పనులు కూడా మానుకుంటున్నామంటూ ఎ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వెంటనే తమ దళిత కాలనీలో ఉన్న మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. లేకపోతే మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహిస్తామని వెల్లడించారు. వీరికి వ్యవసాయ కార్మిక సంఘం. (కెవి పి ఎస్ వృతిరేక పాట కమిటీ ఆధ్వర్యంలో దళిత మహిళలు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఏప్రిల్ నాలుగో తేదీ లోగా మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే భారీ ఎత్తున ఆందోళన చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె గోవిందరావు. కెవిపిఎస్ నాయకులు సిహెచ్ సూరిబాబు. సిహెచ్ రాజు. సెవెంటి బాల తదితరులు పిలుపునిచ్చారు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్




పశ్చిమ బెంగాల్ : పల్లె వెలుగు

భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ బీజేపీలో చేరారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఆయన తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భారతదేశపు అత్యంత విజయవంతమైన టెన్నిస్ క్రీడాకారులలో ఒకరిగా పరిగణించబడే పేస్ బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, బీజేపీ నాయకుడు సుకాంత మజుందార్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. అన్ని రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను పటిష్టం చేసుకోవడంలో నిమగ్నమై ఉన్నాయి. ఈ సందర్భంగా కిరణ్ రిజిజు మాట్లాడుతూ ఎ "లియాండర్ పేస్ బీజేపీ కుటుంబంలో చేరడం చారిత్రాత్మకం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 12 ఏళ్లుగా క్రీడలను, క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తున్నారు" అని అన్నారు. మరోవైపు లియాండర్ మాట్లాడుతూ ఎ ఇది తన జీవితంలో అత్యంత ప్రత్యేకమైన రోజు అని అభివర్ణించారు. "ఇది నా జీవితంలో ఒక గొప్ప రోజు. నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా జీ, నితిన్ నవీన్ జీలకు ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటున్నాను. క్రీడలకు, యువతకు సేవ చేయడానికి ఇది నాకు లభించిన గొప్ప అవకాశం," అని అన్నారు. తన కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ, కొత్త బాధ్యతలు స్వీకరించడానికి తాను ఇప్పుడు సిద్ధంగా ఉన్నానని పేస్ అన్నారు. "నేను 40 ఏళ్లుగా దేశం కోసం ఆడాను, ఇప్పుడు యువతకు సేవ చేయాల్సిన సమయం వచ్చింది" అని చెప్పారు. లియాండర్ పేస్ కేంద్ర ప్రభుత్వ క్రీడా కార్యక్రమాలను కూడా ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ ఎ "ఖేలో ఇండియా ఉద్యమం, టాప్స్ పథకం అద్భుతమైన కార్యక్రమాలు. టోక్యో ఒలింపిక్స్‌లో అథ్లెట్ల ప్రదర్శనను నిర్ధారించడానికి కిరణ్ రిజిజు ఎంత కష్టపడ్డారో నేను చూశాను. ప్రధానమంత్రి ఆయనకు అప్పగించిన పాత్రను ఆయన చాలా చక్కగా నిర్వర్తించారు" అని అన్నారు.

# శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహ స్వామి హుండీ లెక్కింపు





**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మార్చి 31):-**

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం (ఆర్.ఎస్) రంగాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామి, అమ్మ వారి కీ భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకల హుండీ లెక్కింపు మంగళవారం నాడు ఉప కమిషనర్ &కార్యనిర్వాహన అధికారి ఎం. రామాంజనేయులు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ హుండీ లెక్కింపు ద్వారా 04-03-2026నుండి 31-03-2026వరకు 27రోజులకు గాను 21,57,817/- రూపాయలు నగదు, 5గ్రాముల బంగారం, 340గ్రాముల వెండి వచ్చిదని తెలిపారు. నిత్యాన్నదాన సత్రం హుండీ 21,329/-నగదు వచ్చిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో బేతంచర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు, మరియు డోన్ పట్టణానికి చెందిన శ్రీ మద్దిలేటి స్వామి సేవా సమితి సభ్యులు,వాసవి సేవా సమితి సభ్యులు, అమ్మవారి శాల సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

**మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దు.**

**ప్రయాణికులను సురక్షిత గమ్యం చేర్చడం డ్రైవర్ బాధ్యత.**

**కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**సూర్యాపేట టౌన్ పల్లెవెలుగు (మార్చి 31):-**

అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం. హాజరై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు తప్పవు.అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ నుండి కుడకుడ వెళ్లి రోడ్డు నందు స్థానిక ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, టాక్సీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ రహదారి నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని, డ్రైవర్ బాధ్యతగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలని అన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేస్తూ, కాలినడకన వెల్లు వారిని గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. టాక్సీ, ఆటో డ్రైవర్లు చక్కని యూనిఫామ్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టి రవాణా చేయకూడదని తెలిపారు. డ్రైవర్ సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేయలేక ప్రమాదాల బారిన పడతారని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని జైలుకు పంపడం, వాహనాలు సీజ్



చేయడం జరుగుతుంది, ఏప్రిల్ 1వ తేదీ నుండి నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని అన్నారు, వాహనం నడుపుతున్న వ్యక్తికి జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు. సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణం చేసే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షితం, నిదానంగా వాహనాలను నడుపుతూ ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరాలని సంతోషంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు, ఐలయ్య, స్థానిక పౌరులు ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# సంక్షోభంలో వలస బతుకులు

**పల్లెవెలుగు (మార్చి 31):-**

లాక్డౌన్ దృశ్యాలు ఇంకా మన కళ్లముందు మెదలుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మండుటెండలో తండోపతండాలుగా సొంత గమ్య స్థానాలకు తరలిపోయిన వలసదారుల హృదయ విదారకర వెతలు ఎన్నో చూశాం. భద్రత లేని బతుకులు బతుకుతున్న వాళ్లంతా ఇప్పుడు మరోసారి ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు లాక్డౌన్ లేదు. అయినా వాళ్లెందుకు అంతలా తల్లడిల్లుతున్నారంటే.. ఒక్కటే సమాధానం.. గ్యాస్ కొరత. ఇది చాలామందికి సాధారణ వంటింటి సమస్య. కానీ కొంతమందికి బతుకు తెరువు సమస్య. మెరుగైన జీవితాల కోసం వందలు, వేల మైళ్ల దూరాల నుండి దేశంలో అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేస్తున్న వలసదారులను ప్రస్తుతం దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభం నిద్ర పట్టనీయకుండా చేస్తోంది. పదిరోజుల క్రితం అమెజాన్ ఇండియా తన ఈ-కామర్స్ ప్లాట్ ఫారమ్‌లలో రెడీ-టు-ఈట్ భోజనాల అమ్మకాలు పెరిగాయని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ఇంధన కొరతను ఎదుర్కొనేందుకు వినియోగదారులు 'తక్షణ భోజనాలపై ఆధార పడడమే' దీనికి కారణమని ఒక ప్రతినిధి కూడా పేర్కొన్నారు. అయితే ఇది నాణేనికి ఒకవైపు. మరోవైపు హర్యానాలోని మనేసర్‌లో ఉన్న టెక్ దిగ్గజ గిడ్డంగిలో పనిచేస్తున్న కార్మికులు భోజనం ఖర్చుకు ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీకి దక్షిణాన ఉన్న ఈ పారిశ్రామిక నగరంలో పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి వందలాది వలస కార్మికులు వచ్చి పనిచేస్తున్నారు. ఈ గోదాములో పనిచేస్తున్న కార్మికుల ఇళ్లల్లో గ్యాస్ సిలిండర్లు అయిపోయి, వంట చేసుకో వడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పక్కనే ఉన్న ధాబాలలో టిఫిన్లు, భోజనం చేస్తున్నారు. అయితే ధాబాలో గతంలో రూ.8 ఉన్న రోటీ ధర ఇప్పుడు గ్యాస్ కొరత కారణంగా



రూ.12లకు పెంచారు. ఈ భారం ఆ కార్మికులకు మోయలేని భారంగా తయారైంది. 'ధరలు ఇలాగే పెరుగుతూ ఉంటే వారు ఇళ్లకు వెళ్లిపోవాల్సిందే' అని అమెజాన్ ఇండియన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పవన్ సింగ్ సిసోడియా అంటున్నారు. అన్ని చోట్లా ఇదే పరిస్థితి. గుజరాత్‌లోని వస్త్ర, సిరామిక్ పరిశ్రమల నుండి కార్మికులు ఇప్పటికే పెద్ద ఎత్తున తరలి పోతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఒక్క గ్యాస్ కొరత కారణంగానే కాక, పెట్రోల్, డీజిల్ ఇంధనాలపై ఆధారపడి పనిచేసే కొన్ని పారిశ్రామిక యూనిట్లు సైతం మూతపడే పరిస్థితికి వచ్చాయి. మరికొన్ని చోట్ల 'ఈ సంక్షోభ ప్రభావం పెద్దగా లేద'ని చెబుతున్నారు. అయితే ఆకలితో పనిచేసే శక్తి లేక రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితుల్లో గమ్యస్థానాలకు వెళ్లిపోవాలని కార్మికులు నిర్ణయించుకుంటున్నారు. ఇంట్లో ఉంటే తిండైనా దొరుకుతుంది. ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో చాలామందికి ముఖ్యంగా వలస కుటుంబాలకు సొంత గ్యాస్ కనెక్షన్లు లేవు. బ్లాక్ మార్కెట్‌పై ఆధారపడి జీవనం సాగించే ఈ కుటుంబాలకు గ్యాస్ కొరత జీవన వ్యయ సంక్షోభంగా మారుతోంది. నోయిడాలోని చిన్న తరహా తయారీదార్లకు చౌకగా కార్మికులను సరఫరా చేసే లేబర్ సూపర్‌వైజర్ యశ్ దీక్షిత్ దీనిపై మాట్లాడుతూ 'నాకు తెలిసిన కార్మికులలో సగం మంది ఈ కారణంతోనే ఇంటికి తిరిగి వెళ్లిపోయారు. ఇంట్లో ఉంటే కనీసం తినడానికి తిండి అయినా దొరుకుతుందని వారు చెప్పారు' అని అన్నారు. సామూహిక వంటశాలలు ప్రారంభించాలి ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న పెళ్లికాని యువకులు గ్యాస్‌పై వంట చేయడం పూర్తిగా తగ్గించేశారు. రోటీ, కూరలకు బదులు వంట త్వరగా పూర్తి అయ్యే మ్యాగీ, న్యూడుల్స్ తింటూ పనులు చేసుకుంటున్నారు. వలస కార్మికులు ఎదుర్కొం టున్న సవాళ్లపై విస్తృత రచనలు చేసిన సామాజిక శాస్త్రవేత్త పుష్పేంద్ర కుమార్ దీనిపై ఇలా స్పందించారు. 'ఈ సంక్షోభ సమయంలో నిజాయతీ గల ప్రభుత్వాలు నిత్యావసరాల రేషన్‌ను పంపిణీ చేయాలి. సామూహిక వంటశాలలు ప్రారంభించాలి. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం లేదు' అంటున్నారు. నోయిడాలో నివసిస్తున్న చాలామంది కార్మికులు గ్యాస్ దొరక్క ఇంటిపై టెర్రస్ మీద కట్టెలు పెట్టుకుని వండుకోవడం అక్కడ కనిపిస్తోంది. అయితే మన్‌సర్‌లో ఆ పరిస్థితి లేదు. దీనిపై సిసోడియా ఇలా వివరించారు. 'అక్కడ ఇంటి యజమానులు ఆ వెసులుబాటు ఇవ్వరు. పైగా అక్కడ కట్టెలు దొరకడం కూడా కష్టం' అంటున్నారు. కేజీల్లో కొంటున్నారు దక్షిణ ఢిల్లీలోని మహీంద్రా షోరూమ్‌లో గౌతమ్ మాఝీ పనిచేస్తున్నారు. గౌతమ్ నగర్ కార్మిక వర్గ నివాస ప్రాంతంలో నివసిస్తున్న ఆయన పశ్చిమబెంగాల్ నుండి వలస వచ్చారు. గతంలో బ్లాక్ మార్కెట్‌లో వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.1100లకు కొనుగోలు చేసుకునేవారు. కానీ ఇప్పుడు కేజీలలో గ్యాస్‌ను సిలిండర్‌లో నింపిస్తు న్నారు. 'ప్రతి కిలోకు రూ.300-400 చెల్లించడం చాలా కష్టంగా ఉంద'ని అతను వాపోతున్నాడు. బీహార్ ముంగేర్ విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ పట్టభద్రుడైన సాహిల్ అహ్మద్ గౌతమ్ నగర్‌లో పిజ్జా బండిని నడుపుతున్నాడు. గ్యాస్ అయిపోయి ఒక రోజంతా దుకాణం మూసివేయాల్సి వచ్చింది. అ 'రెట్టింపు ధర ఇచ్చి గ్యాస్ కొనడం చాలా కష్టంగా ఉంద'ని అంటున్నాడు.

# గడివేములలో ట్రాఫిక్ మధ్యన ఇరుక్కుపోయిన 108 అంబులెన్స్



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



గడివేములలో మంగళవారం మూల పెద్దమ్మ ఆలయానికి వచ్చే భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో భారీ ఎత్తున గడివేములలో ఉదయం నుంచి ట్రాఫిక్ నిరంతరంగా కొనసాగుతుంది ఇందులో ఒక అంబులెన్స్ 108 వాహనం అందులో పేషెంట్ ఉండడంతో ఎమర్జెన్సీగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళుటకు వచ్చి ట్రాఫిక్ మధ్యలో దాదాపు అరగంటకు పైగా హారన్ మురయించినప్పటికీ ఎక్కడ ఉన్న వాహనాలు అక్కడే కదలక గంటసేపు ప్రజలు బస్సులో ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.అంబులెన్స్ అప్పటికే కనీసం ట్రాఫిక్ లో 40 నిమిషాల పాటు ఉండి పోవడం జరిగింది.ఇప్పటికైనా గడివేములలో భారీ వాహనాలు రావడంతో జిందాల్ ఫ్యాక్టరీ సంబంధించిన వాహనాలను ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని భారీ వాహనాలను వారు ఏర్పరచుకున్న రోడ్డు మార్గం ద్వారా జిందాల్ కంపెనీకి చెందిన వాహనాలు వెళ్లే విధంగా చూడాలని గడివేముల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# అక్రమంగా మారనాయుధం కలిగి ఉన్న కేసులో ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష,500/- జరిమాన

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మార్చి 31):-**




నంద్యాల జిల్లా బేతంచెర్ల కొత్త బస్టాండ్ వద్ద ముద్దాయి మద్యం సేవించి మారణాయుధాన్ని(బైనేట్) చేతపట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నందున గుర్తుతెలియని వ్యక్తి పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ సంఘటనా స్థలానికి చేరుకొని మారనాయుధం కలిగి ఉండడం నేరమని తెలిపి అతని వద్ద ఉన్న మారణాయుధాన్ని (బైనేట్) స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. కోర్టులో విచారణ ముద్దాయి కె. నాగశేషు నాగన్న నేరం చేసినట్లు రుజువు కావడంతో జడ్జి గారు ఒక సంవత్సరం జైలు శిక్ష 500 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో కేసు నమోదు చేసిన సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ ప్రస్తుతం పాములపాడు ఎస్సై ని,సాక్షులను కోర్టులో సకాలంలో సాక్షులను హాజరు పరచడంలో కృషిచేసిన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మరియు కోర్టు కానిస్టేబుల్ మాధవ్ గని ఉన్నతాధికారులు అభినందించడం జరిగిందని తెలిపారు.

# రాజధాని పేరిట చంద్రబాబు మోసం

**రామచంద్రపురం పల్లెవెలుగు (మార్చి 31):-**



అభివృద్ధికి నోచుకోని రాజధాని అమరావతి పేరిట ప్రజలను సిఎం చంద్రబాబు మోసగిస్తున్నారని వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాశ్ విమర్శించారు. ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అమరావతి రాజధాని అని చెప్పి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసగిస్తున్నారని ఆరోపించారు. అమరావతి రాజధానికి వైసిపి ఎప్పుడు వ్యతిరేకం కాదనే విషయాన్ని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు సూపర్ సిక్స్ పేరుతో అమలు కానీ హామీలను గుప్పించి వాటిని అమలు చేయకుండా అమరావతి రాజధాని పేరుతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. అమరావతి రాజధాని నిర్మాణానికి దాదాపుగా రూ. 2లక్షల కోట్లు అవసరం కాగా దానిని భరించే శక్తి రాష్ట్రానికి ఉందా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే ఇది సాధ్యమా అనే ప్రశ్నలు సహజంగా వస్తున్నాయన్నారు. వైసిపి అభివృద్ధి వికేంద్రీకరణలో అమరావతిని వ్యతిరేకించలేదని, కానీ అమరావతి నిర్మాణంలో జరుగుతుందన్న అవినీతిని మాత్రమే వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. గతంలో వైసిపి అధికారంలో ఉండగా రైతుల వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా అప్పటి సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రాప్ ఇన్సూరెన్సును ప్రభుత్వమే భరించే విధంగా చేశారని అన్నారు. సమావేశంలో వైసిపి టౌన్ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొయ్య బంగారు బాబు, జిల్లా సెక్రటరీ వెన్నెటి బాబు, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు గుణ్ణం సూరిబాబు, బండి బుజ్జి, రావూరి రాజా, చిత్తూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తిచేయాలి

**అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనిలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి- కొత్తపల్లి శివకుమార్ సి.పి.ఐ(ఎం-ఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి**



**సూర్యాపేట ప్రతినిధి మార్చి:31 పల్లెవెలుగు**

సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనిలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనిని త్వరగా పూర్తిచేయాలని ఈ రోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని తలంచి, కాంట్రాక్టర్ కేఎన్ఆర్ కు పనులను అప్పగించడం జరిగిందని,ఈ డ్రైనేజీ వ్యవస్థను ఆరు నెలల లోపు పూర్తిగా నిర్మించి పట్టణానికి అందించవలసి ఉన్నదని కానీ,ఈరోజు వరకు కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉన్నదని ఆయన దుయ్యబట్టినారు. ఏ బజారు చూసినా,ఏ వాడ చూసినా,ఏ కాలనీ చూసినా,డ్రిల్లింగ్ మిషన్తో వేసిన గుంటలు, అతుకుల గతుకుల రోడ్లు సూర్యాపేట అభివృద్ధిని వెక్కిరిస్తున్నాయని అన్నారు. బజారులో నెలకొన్న దుమ్ము దూళి తో ప్రజలు శ్వాసకోశ జబ్బులతో ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. అతుకుల గతుకుల రోడ్లమీద ప్రయాణం చేస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురై, అంగవైకల్యం చెందుతున్నారని ఆవేదన చెందారు. ఏ బజార్లో ఎప్పుడు ఏ పని మొదలుపెడతారో,ఎప్పుడు ముగిస్తారో తెలియని అస్తవ్యస్త స్థితి నెలకొన్నదని ఆయన అన్నారు. అందుకనే ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని, అన్ని బజార్లలోని రోడ్లను సామాన్య పరిస్థితికి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరినారు. ప్రస్తుతం పని చేయిస్తున్న కాంట్రాక్టర్ తీరు చూస్తే ఇప్పట్లో పనులు పూర్తయ్యేలాగా కనిపించడం లేదని ఆయన ఆవేదన చెందారు. కావున మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ జోక్యం చేసుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనితీరును మెరుగుపరిచి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అన్నారు. లేని యెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, కోశాధికారి మోటకట్ల జయమ్మ, పార్టీ నాయకులు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

**గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి మార్చి 30 పల్లెవెలుగు**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 2,800 మంది విద్యార్థులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్కాలర్‌షిప్‌లు









**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద జ్యువెలరీ రిటైల్ సంస్థ అయిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ సామాజిక బాధ్యతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2,800 మంది విద్యార్థులకు భారీ స్కాలర్‌షిప్ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. కర్నూలులోని కేవీఆర్ కాలేజీ అసెంబ్లీ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ మేరకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ముఖ్యాంశాలు: మొత్తం లబ్ధిదారులు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2,800 మంది విద్యార్థులు. మొత్తం నిధులు: విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ₹2.52 కోట్లు కేటాయింపు. కర్నూలు జిల్లా వాటా: స్థానిక షోరూమ్ ద్వారా 160 మంది విద్యార్థులకు ₹12,74,000 విలువైన చెక్కుల పంపిణీ. దేశవ్యాప్త లక్ష్యం: 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ దేశవ్యాప్తంగా 33,000 మంది బాలికలకు ₹30 కోట్లతో విద్యా సహాయం. ముఖ్య అతిథుల ప్రసంగం: ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శ్రీ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో మలబార్ గోల్డ్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ ఆర్థిక సహాయాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసర్ శ్రీ లలెప్ప గారితో పాటు పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు. విద్యే ప్రాధాన్యత - మలబార్ గ్రూప్ చైర్మన్: మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ, "సమాజాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది. ప్రతిభ ఉండి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే మేము ఈ నిరంతర స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. సామాజిక బాధ్యత ప్రణాళికలు: దేశవ్యాప్త విస్తరణ: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ 19 రాష్ట్రాల్లోని 3,000కు పైగా ప్రాంతాల్లో 15 ప్రధాన సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ నిర్ణయించింది. బడ్జెట్: దీని కోసం గ్రూప్ మొత్తం ₹200 కోట్లను కేటాయించింది. ఇతర రంగాలు: విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూనే.. ఆకలి నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ, గృహ నిర్మాణం, మహిళా సాధికారత మరియు పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లోనూ మలబార్ గ్రూప్ విస్తృతంగా పనిచేస్తోంది.

# సిపిఎం ఆధ్వర్యాన మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**పార్వతీపురం టౌన్ : పల్లె వెలుగు**

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించడంలో ప్రభుత్వం, అధికారపక్ష నాయకులు చేస్తున్న అలసత్వానికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం వందలాది మంది బాధితులు మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, నాయకులు బివి రమణ తదితరులు మాట్లాడారు. ఎంతో ఆర్భాటంగా 2017లో ప్రారంభించిన టిట్కో ఇళ్ల పథకం ప్రహసనంగా మారిందని అన్నారు. పట్టణంలో 1402 మందిని లబ్ధిదారులుగా గుర్తించి, 768 ఇళ్ల నిర్మాణం 90శాతం పైగా పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా లబ్ధిదారులకు అప్పగించకపోవడం అన్యాయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే గాని, ప్రభుత్వ పెద్దలు గాని చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం వ్యక్తమైందని అన్నారు. ఇప్పటికైనా టిడ్కో ఇల్లు అప్పగింతకు చర్యలు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల వద్ద నుండి వసూలు చేసిన షేర్ కాపిటల్ డబ్బులు 1 కోటి 36 లక్షల రూపాయలు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ ధర్నా చేస్తున్న బాధితుల వద్దకు వచ్చి సమస్యలను విన్నారు. అనంతరం జూన్ నెలాఖరులోగా పట్టణ ప్రజలకు టిడ్కో ఇల్లు అప్పగింత పూర్తి చేస్తామని, మిగిలిన వారికి తమ షేర్ క్యాపిటల్ ను చెల్లించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఎం నాయకులు, బాదితులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు పి.రాజశేఖర్, పాకల సన్యాసిరావు, బి.సూరిబాబు, 30 వార్డుల పరిధిలోని లబ్ధిదారులు పాల్గొన్నారు. తెలుగు తమ్ముళ్ల ఓవరాక్షన్ కు సిపిఎం ఖండనటిడ్కో ఇళ్ల సమస్యపై సిపిఎం చేపట్టిన ధర్నాకు అధిక సంఖయలో లబ్ధిదారులు రావడంతో కొందరు టిడిపి నాయకులు బాదితుల వద్దకు వచ్చి తాము సమస్యలు పరిష్కరిస్తామేని, మీరెందుకు ధర్నాలు చేయడం అంటూ ఆక్రోసం వెళ్లగక్కారు. దీనికి లబ్ధిదారులు స్పందించి ఇన్నేళ్లు మీరేం చేశారని, మీకు ఓట్లు వేసి గెలిపించడం తాము చేసిన పాపమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య సూత్రాలు కనీసం తెలియని తెలుగుదేశం కార్యకర్తలు ఇలా ఓవరాక్షన్ చేయడం సరైన పద్ధతి కాదని సిపిఎం నాయకులు బివి




రమణ, గొర్లి వెంకటరమణ, పి.సన్యాసిరావు, బి.సూరిబాబు హెచ్చరించారు. చేతనైతే సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రచారమే తప్ప ఆచరణలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం లేదని అన్నారు. అక్రమణదారులకు నోటీసులు ఇచ్చి వారి నుండి లక్షల రూపాయలు టిడిపి నాయకులు వసూలు చేస్తున్నట్టు తమ పరిశీలనలో తెలిసిందని, ఆ వివరాలన్నిటిని కూడా బహిరంగ పరుస్తామని హెచ్చరించారు.. స్థానిక శాసనసభ్యులు ప్రోత్సాహంతో స్థానిక నాయకులు చేస్తున్న రౌడీయిజంపై ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా ఫిర్యాదులు చేస్తామని నాయకులు తెలిపారు.

# తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- ఉరుములు, మెరుపులతో వడగళ్ల వాన హెచ్చరిక
- గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు
- హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

**హైదరాబాద్, మార్చి 31 పల్లె వెలుగు**



తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశముందని హెచ్చరించింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వానతో పాటు గాలివానలు కూడా తీవ్రంగా ఉండే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈరోజు ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రేపు కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాలకు కూడా ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతంగా ఉండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. నగర ప్రజలు వర్షాల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని సూచించింది.వ్యవసాయదారులు తమ పంటలను రక్షించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వడగళ్ల వాన ప్రభావంతో పంటలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా ఈదురు గాలులు, మెరుపుల సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# సొసైటీ ఏపీ సి ఓ లో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం











**మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 31**

ఎమ్మిగనూరు పట్టణంలోని చేనేత వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో)లో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి వందలాది మంది చేనేత కార్మికులు, కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు, మహిళలు, యువకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు చేనేతల పితామహుడిగా పేరుపొందిన పద్మశ్రీ డాక్టర్ మాచాని సోమప్ప విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. సోమప్ప పెద్ద పార్కు నుండి వైఎస్సార్సీపీ సర్వసభ్య సమావేశం జరుగుతున్న ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో "ఆప్కో విలీనం రద్దు చేయాలి", "చేనేతల ఆస్తులను కాపాడాలి", "స్వయం ప్రతిపత్తి కొనసాగాలి" వంటి నినాదాలతో చేనేతలు తమ నిరసనను గట్టిగా వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం ప్రాంగణానికి చేరుకున్న అనంతరం, సభ్యులను ఉద్దేశించి బుట్టా రేణుక మాట్లాడుతూ ఎమ్మిగనూరు వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు లాభదాయకంగా కొనసాగుతున్నాయని, చేనేతల ఆధారంగా స్వయం ప్రతిపత్తితో నిలిచిన ఈ సంస్థలను అప్పుల్లో ఉన్న ఆప్కోలో విలీనం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. డాక్టర్ పద్మశ్రీ మాచాని సోమప్ప 1930 ప్రాంతంలో చేనేతల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థలు చేనేతల జీవనాధారానికి బలమైన ఆధారంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పై బుట్టా రేణుక తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. చేనేతల ఆస్తులను స్వాధీనం చేసుకునే దురుద్దేశంతోనే వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలను ఆప్కోలో విలీనం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. చేనేతల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చి, అదే చేనేతల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం అన్యాయమని పేర్కొన్నారు. అలాగే, ఎమ్మెల్యే తన తండ్రి పేరును ఉపయోగించి రాజకీయ లాభాలు పొందుతున్నారని, కానీ చేనేతలకు ఆయన చేసిన సహాయం ఏమీలేదని విమర్శించారు. ఇప్పటివరకు చేనేతలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా, ఇప్పుడు వారి ఆస్తులపై కన్నేసి విలీనం పేరుతో కాజేయాలని చూస్తున్నారని అన్నారు. ఇక ఇటీవల ఎమ్మెల్యే నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తనపై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ, "నేను భారతీయురాలిని, దేశంలో ఎక్కడైనా పోటీ చేసే హక్కు నాకు ఉంది. స్థానికత పేరుతో మాట్లాడే హక్కు ఎవరికీ లేదు" అని బుట్టా రేణుక స్పష్టం చేశారు. స్థానికత గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూడా ఇక్కడి వారు కారని, ఆయన కుటుంబం కూడా బయటి ప్రాంతానికి చెందినదేనని గుర్తుచేశారు. మా చేనేతలే మిమ్మల్ని ఆదరించి, మా ఓట్లతో గెలిపించి ఈరోజు మీరు అధికారంలో ఉన్నారు. ఇప్పుడు అదే చేనేతలపై అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తే, రాబోయే రోజుల్లో చేనేతలు గట్టిగా బుద్ధి చెబుతారు" అని హెచ్చరించారు. నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలీని అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, పోలీసులు మరియు నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో కొంతమంది చేనేతలు మరియు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అదేవిధంగా, ఎమ్మిగనూరు వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీకి చెందిన ఒక అధికారిని ఆకస్మికంగా బదిలీ చేయడం కూడా ప్రభుత్వం విలీనం ప్రక్రియను వేగవంతం చేయడానికి చేసిన చర్యగా బుట్టా రేణుక విమర్శించారు. ఇక సర్వసభ్య సమావేశంలో ఆప్కోలో విలీనం అంశం అజెండాలో చర్చకు వచ్చినప్పుడు, సభ్యులందరూ ఏకగ్రీవంగా దానిని తిరస్కరించి వ్యతిరేక తీర్మానాన్ని ఆమోదించినట్లు వెల్లడించారు. చేనేతల హక్కులను కాపాడేందుకు తాము చివరివరకు పోరాడుతామని, అవసరమైతే మరింత పెద్ద స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని బుట్టా రేణుక స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు చేనేతలు ఐక్యంగా తమ హక్కుల కోసం నిలబడిన ఈ నిరసన కార్యక్రమం చేనేతల సంకల్పాన్ని మరోసారి ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు.

# పర్యాటకుడు గాలిలో ఉండగా.. తెగిన పారాసైలింగ్ తాడు

**పనాజీ: మార్చి 31 పల్లెవెలుగు**

ఒక పర్యాటకుడు బీచ్‌లో పారాసైలింగ్ చేస్తున్నాడు. అతడు గాలిలో ఉండగా పారాసైలింగ్, బోటు మధ్య ఉన్న తాడు తెగిపోయింది. దీంతో ఆ పర్యాటకుడు సముద్రంలో పడిపోయాడు. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒక పర్యాటకుడు బీచ్‌లో పారాసైలింగ్ చేస్తున్నాడు. అతడు గాలిలో ఉండగా పారాసైలింగ్, బోటు మధ్య ఉన్న తాడు తెగిపోయింది. దీంతో ఆ పర్యాటకుడు సముద్రంలో పడిపోయాడు. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ప్రముఖ పర్యాటక కేంద్రమైన గోవాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం గోవాలోని బాగా బీచ్‌లో బోటుకు కట్టిన తాడు సహాయంతో ఒక టూరిస్ట్ పారాసైలింగ్ చేశాడు. కాగా, పారాసైలింగ్, బోటు మధ్య అనుసంధానంగా ఉన్న తాడు తెగిపోయింది. దీంతో పారాసైలింగ్ చేస్తున్న వ్యక్తి సముద్రంలో పడిపోయాడు. ఇది చూసి అతడికి చెందిన వారు ఆందోళన చెందారు. అదృష్టవశాత్తు ఆ వ్యక్తికి ఏమీ కాలేదు. ఆ పర్యాటకుడిని సకాలంలో



రక్షించారు. అయితే సాహస కార్యకలాపాల్లో భద్రత పట్ల ఈ సంఘటన ఆందోళన రేకెత్తించింది. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఆదోని జిల్లా కోసం 136వ రోజు రిలే నిరాహార దీక్ష

**ఆదోని (పల్లె వెలుగు): మార్చి 31 పల్లెవెలుగు**



ఆదోని జిల్లా కోసం గత 136 రోజులగా సుదీర్ఘంగా ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు కలిసికట్టుగా ఉద్యమాన్ని నడుపుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. కాబట్టి గతంలో ఉన్న ఆదోని జిల్లా జేఏసీ నాయకులు100వ రోజు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి హామీ లేకుండా విరమించుకోవడం వల్ల ఐదు నియోజకవర్గాల ప్రజలందరూ చాలా నిరాశ చెందారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఆదోని జిల్లా జేఏసీ లో భాగస్తులుగా ఉన్నటువంటి కొంతమంది ఆదోని జిల్లా రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు గ్రామాలల్లో ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి వివరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు ఆదోని జిల్లా ఉద్యమాన్ని నడపడానికి అవసరమైనటువంటి సమయం, అనుభవం, ఆర్థికం ఎంతో ఉన్నప్పటికీ ఉద్యమం ముందుకు నడపాలి అన్న ఉద్దేశంతో వారి దగ్గర లేకపోయినా ఉన్న దాంట్లోనే ఉద్యమాన్ని నడుపుతున్నారు. అయితే ఏప్రిల్ నెలలో రిలే నిరాహార దీక్ష ఉద్యమం 150 రోజుకు చేరుకుంటున్న సందర్భంగా ప్రజా సంఘాల నాయకులను కుల సంఘాల నాయకులను, వామపక్ష పార్టీల పెద్దలను ఆ బహిరంగ సభకు పిలిచి ఆదోని ఉద్యమంను తీవ్ర స్థాయికి తీసుకెళ్లాలని తలచినాము. ఈ కార్యక్రమం చాలా ఆర్థికంతో కూడుకున్నది కాబట్టి ఎవరైనా ఉద్యమానికి మద్దతు తెలుపదలుచుకున్న వారు ఆర్థికంగా సహాయం చేయాలనుకున్న వారు దీక్ష శిబిరం వద్దకు వచ్చి దీక్షకు కూర్చున్న వారికి సంఘీభావం తెలిపి మీ యొక్క ఆర్థిక సహకారం అందించాలని ఐదు నియోజకవర్గాల ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుకుంటున్నాం. అయితే గతంలో ఎటువంటి హామీ లేకుండానే దీక్షను విరమించుకున్నటువంటి కొందరు ఇప్పటికీ ప్రజల్లో నుంచి చందాలు వసూలు చేయడం అన్నది చాలా బాధాకరమైన విషయం. దీనిని దృష్టిలో ఉంచుకొని అలాంటి వారిని మందలించి ఉద్యమం నడిపే వారికి మీ యొక్క ఆర్థిక సహకారం అందిస్తారని ఆదోని జిల్లా జేఏసీగా మేమందరం మిమ్మల్ని కోరుకుంటున్నాము. ఇకపోతే ఈ రోజు 136వ రోజు రిలే నిరాహార దీక్షలు రామకృష్ణ, సుభాష్ చంద్రబోస్ రామాంజనేయులు, కుమార్ కూర్చొని ఉద్యమాన్ని బలోపేతం చేశారు. ఆదోని జిల్లా కార్యక్రమాన్ని బుజస్కందాల పైన వేసుకుని ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్లడానికి సన్నద్ధమైనారు. గ్రామ గ్రామాన ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి వివరిస్తూ ప్రజల్లో చైతన్యవంతమ్ తీసుకొస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు వై పి నాగరాజు, పగడాల కోదండ, బండారి హనుమంతు,గోవిందు, గుమ్మల బాలస్వామి, నల్లారెడ్డి, టి వీరేష్, పిఎస్ వీరేష్, మలిగే రామలింగయ్య తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడుపుతున్నారు.

# ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**లొట్లపల్లి పాఠశాల పరిశీలన**

**విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం**



**జామి : మార్చి 31 పల్లెవెలుగు**

మండలంలోని లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేయడం ద్వారా తన నిరాడంబరతను చాటుకున్నారు. విద్యార్థులతో మమేకమై, వారి చదువుల పురోగతి గురించి ఆరా తీశారు. ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. కష్టపడే వారికి విజయం తప్పక సిద్ధిస్తుందని అన్నారు. బాగా చదువుకోవడం ద్వారానే జీవితంలో గొప్ప అభివృద్ధిని సాధించగలరని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన మంత్రి, స్వయంగా విద్యార్థులకు వడ్డన చేశారు. విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చుని భోజనం చేయడం అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంది. భోజనం తర్వాత కాసేపు విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

# పిహెచ్‌సిని పరిశీలించిన కలెక్టర్

**డాక్టర్ గైర్హాజరుపై ఆగ్రహం**



**డెంకాడ : మార్చి 31 పల్లెవెలుగు**

డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విధుల్లో ఉండాల్సిన డాక్టర్ గైర్హాజరు కావడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఇద్దరు డాక్టర్లలో డాక్టర్ ఎం. శివరామకృష్ణ ఎఫ్‌పి క్యాంప్‌కు వెళ్లగా, విధుల్లో ఉండాల్సిన డాక్టర్ ఎన్. అనూష లంచ్‌కు వెళ్లారని సిబ్బంది వివరణ ఇచ్చారు. అయినప్పటికీ విధుల్లో డాక్టర్ అందుబాటులో లేకపోవడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి, సంబంధిత డాక్టర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి 39 మంది రోగులు నమోదు అయినట్లు గుర్తించారు. అలాగే మందుల స్టాక్ రూమ్, స్టాక్ రిజిస్టర్‌ను కూడా పరిశీలించారు. వార్డులో బెడ్స్‌తో పాటు మెడిసిన్ బాక్సులు నిల్వ ఉంచడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ, ఆసుపత్రి నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది తమ విధులను కచ్చితంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# 5 నుండి 7 వరకు శ్రామిక మహిళ రాష్ట్ర సదస్సు

**గుంటూరు : మార్చి 31 పల్లెవెలుగు**



గుంటూరులో ఏప్రిల్ 5వ తేదీ నుండి 7 వరకు జరగనున్న మహిళా ఉద్యోగుల, శ్రామిక మహిళల పదో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు కెఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బ్రాడీపేటలోని సిఐటియు నగర కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో శ్రామిక మహిళ రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో కార్మిక వర్గంలో అధిక భాగంగా ఉన్న మహిళలు, శ్రామిక మహిళల సమస్యలు చర్చించేందుకు ఈ సదస్సు జరుగుతుందన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావట్లేదని, పని భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఉన్న హక్కులు కూడా కోల్పోతారని, యజమాన్యాల దయాదాక్షిణ్యాలపై కార్మిక హక్కులు ఆధారపడి ఉంటాయని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేటర్లకు రాయితీలు ఇస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని వివరించారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.రమణ మాట్లాడుతూ మూడు రోజుల సదస్సులో భాగంగా 5న మహిళా కార్మికులకు, ఉద్యోగులకు, పిల్లలకు ఆటల పోటీలు, 6న సాయంత్రం 'మహిళలు ఆరోగ్యం' అంశంపై సదస్సు, 7న రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కె.అనురాధ నాయకులు ఎస్.పద్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, నగర కన్వీనర్ బి.ముత్యాలరావు, కో కన్వీనర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వై డబ్ల్యూ సి ఎస్ సోసైటీ ఆప్కోలో మార్కెటింగ్ నిర్ణయం కి సంపూర్ణ మద్దత్తు ప్రజా సంఘాలు

కూటమి చేస్తున్న చేనేతల అభివృద్ధి ని ఓర్వలేక తప్పుడు ప్రచారం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి31

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వై డబ్ల్యూ సి ఎస్ చేనేతల సహకార సోసైటీ ఆప్కో ద్వారా మార్కెటింగ్ పై వైసీపీ రాద్ధాంతం సిగ్గుచేటు అని ప్రజా సంఘాల నాయకులు సమతా సైనిక్ దళ్ రంగయ్య విమర్శించారు. సోసైటీ ని ఆప్కో కి అంకితం చేస్తునట్టు తప్పుడు ప్రచారం చేస్తూ ఎమ్మిగనూరు చేనేతలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని అయన మండిపడ్డారు. ఉత్పత్తి పెరిగి మార్కెటింగ్ వేగవంతం కోసం ఆప్కో మార్కెటింగ్ ని వాడుకోవడం చేనేతలను మోసం చేయడం ఎలా అవుతుంది అని విమర్శించారు. ఆప్కో అప్పులకు సోసైటీ మార్కెటింగ్ కి ఏంటి సంబంధం అని చేనేతల నేత వస్త్రాలు ఆప్కో ద్వారా విక్రాయించడం ఎక్సపోర్ట్ పెరిగి ఉపాధి అధికంగా దొరకడం మన నేతన్న వస్త్రాలకు ఒక బ్రాండ్ ఏర్పాటు అవుతుంది అని అయన తెలిపారు. కూటమి పరిపాలనలో సంక్షేమం అభివృద్ధి గురించి ప్రశ్నించడానికి లేక చేనేతలను మభ్యపెట్టి గతంలో ఓడించిన చేనేతలపై కక్ష సాధింపు చర్యలకు వైసీపీ పాల్పడుందని చేనేతలు జాగ్రత్తగా ఉండాలని అయన హెచ్చరించారు. ఆప్కో లో విలీనం అంటే కేవలం ఆప్కో కి ఉన్న మార్కెట్ సముదాయల ద్వారా మన నేత వస్త్రాలు అమ్మకాలు చేయడం మాత్రమే అని వివరించారు. కూటమి ప్రభుత్వం నేతన్నలను మోసం చేయాలనుకుంటే ఎమ్మిగనూరు కి వందల కోట్లతో టెక్సటైల్ పార్క్ వచ్చేదా చేనేతలకు ఉచిత కరెంటు లాంటి ప్రభుత్వ ఆర్థిక సహాయాలు అందేవా అని ప్రశ్నించారు. టెక్స్టైల్ పార్క్ శరవేగంగా జరుగున్న పనులు చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తూ వైసీపీ రాద్ధాంతం చేస్తుందని తెలిపారు. కొంతమంది పద్మశ్రీ సోమప్ప పేరు తుడిచివేసే ప్రయత్నం జరుగుతుంది అన్న మాటలను తీవ్రంగా ఖండించారు. అయన పేరుతో కుటుంబ సభ్యులు నడుపుతున్న వ్యాపార వాణిజ్య సంస్థల లో అవకతవకలు జరిగిన యెమ్మిగనూరు లేదర్ సోసైటీ దళిత కార్మికుల కు సొంత కుటుంబికులే అన్యాయం చేసినప్పుడు తుడిచివేయబడలేని పేరు నిత్యం చేనేతల నామస్మరణ తో వారి సంక్షేమ అభివృద్ధి కి కూటమి పాటుబడుతుంటే ఆయన పేరు తుడిచివేస్తున్నారు అనడం వారి పైత్యనికి నిదర్శనం అని మండిపడ్డారు.బుట్ట రేణుకమ్మ ఎమ్మిగనూరు తరువాత చేనేతలు ఎక్కువగా ఉన్న నాగలదిన్నె ను గతంలో దత్తత తీసుకుంటా అని చెప్పిన మాటను గుర్తు చేసి ఈ విషయం పై ఆలోచన చేయాలనీ సూచించారు.ప్రజాసంఘాల తరుపున చేనేతల నేతవస్త్రాల మార్కెటింగ్ ఎక్కువ ఉత్పత్తి తో ఉపాధి నేత వస్త్రాలకు మంచి గుర్తింపు కై ఆప్కో తో తీసుకున్న నిర్ణయం కి సంపూర్ణ మద్దత్తు అని రంగయ్య తెలిపారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన:జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మహబూబాబాద్, మార్చి 31 పల్లెవెలుగు

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకు పైగా పూర్తై 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్టీసీ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై పలువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు 2023 డిసెంబర్ 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తు పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల కింద



మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, డీఆర్డీఓ మధుసూదనరాజు, మెప్మా అధికారి విజయ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు





జిల్లా ఇంచార్జ్ మంత్రి మర్యాదపూర్వకంగా కలిసిన అక్కమ్మతోట రామకృష్ణ.

ఆదోని (పల్లె వెలుగు): మార్చి 31

ఈరోజు కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల (ఇరిగేషన్) శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామ నాయుడు మరియు స్థానిక మంత్రి టీజీ భారత్ కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో బీజేపీ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ అక్కమ్మతోట రామకృష్ణ జిల్లాలో ఉన్న పలు నీటి ప్రాజెక్టుల పరిస్థితిని, వాటి అభివృద్ధి అవసరాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొంగులేటిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి

హైదరాబాద్, మార్చి 31 : (పల్లె వెలుగు):



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ కబ్జాలు, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరిట సాగిస్తున్న మైనింగ్ దోపిడీపై సిట్టిం గ్ జడ్జితో విచారణ జరిపించాలని, వెంట నే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం గవర్నర్‌కు విజ్ఞప్తిచేసింది. వెంటనే పొంగులేటిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయండి గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్లాకు బీఆర్ఎస్ఎల్పీ ఫిర్యాదు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ కబ్జాలు, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరిట సాగిస్తున్న మైనింగ్ దోపిడీపై సిట్టిం గ్ జడ్జితో విచారణ జరిపించాలని, వెంట నే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం గవర్నర్‌కు విజ్ఞప్తిచేసింది. సోమవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హైదరాబాద్ లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్‌ప్రతా ప్ శుక్లాతో భేటీ అయ్యారు. మంత్రి పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి మైనింగ్ అక్రమాలు, భూకబ్జాలపై సాక్ష్యాధారాలను అందజేశారు. గంటకుపైగా సాగిన సమావేశంలో రెండేండ్లుగా కాంగ్రెస్ సర్కార్ సాగిస్తున్న అక్రమ వ్యవహారాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, తెలంగాణలో అచ్చంగా ఆనాటి ఎమర్జెన్సీ రోజులు తీసుకొచ్చిందని ఆరోపించారు. ఈ సందర్భంగా గవర్నర్ స్పందిస్తూ.. ఆనాటి ఇందిరాగాంధీ పాలన ఎమర్జెన్సీ రోజుల్లో 19 నెలలు జైలు శిక్ష అనుభవించానని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ఎల్పీ నాయకులు స్పందిస్తూ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు ఎమర్జెన్సీ నాటి చీకటి రోజులు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనే మై నింగ్ కంపెనీ నిబంధనలు ఉల్లంఘించి, జంట జలాశయాల పరిధిలో నిషేధం ఉన్నప్పటికీ అక్రమంగా మైనింగ్ చేస్తున్నదని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. మినరల్ డీలర్ లైసెన్స్, పొల్యూషన్ బోర్డు, పరిశ్రమల శాఖ పర్మిషన్లు, విద్యుత్తు కనెక్షన్లు లేకుండా రెండేండ్లుగా వందల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నదని ఆధారాలతో కూడిన విజ్ఞానపపత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు.

# జనగామలో పాఠశాల, అంగన్వాడీ, సఖి కేంద్రాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- పోషకాహారం, సేవలపై అంగన్వాడీ పరిశీలన
- మహిళల సేవలపై సఖి కేంద్రంలో ఆరా

జనగామ, మార్చి 31 (పల్లె వెలుగు):

జనగామ మండలం అడవికేశ్వాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ విద్యార్థులకు అందుతున్న బోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం అమలు విధానాన్ని సమీక్షించారు. పాఠశాల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారి చదువు స్థాయి, పాఠ్యాంశాలపై అవగాహనను పరీక్షించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా, ఆహార నాణ్యత ఎలా ఉంది, వంట విధానం, పరిశుభ్రత ఎలా పాటిస్తున్నారు అనే అంశాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారులకు అందుతున్న పోషకాహారం, సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లల ఎత్తు, బరువు కొలతలను పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా, వంటశాల పరిశుభ్రత పాటిస్తున్నారా అనే విషయాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆహార పదార్థాల నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం కీలకమని, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేసి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. పిల్లల అభివృద్ధిపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. తదనంతరం జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, మహిళలకు అందిస్తున్న



సేవలపై సమీక్ష నిర్వహించారు. కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలు సమయానికి అందుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు. వచ్చిన కేసుల నిర్వహణ విధానం, బాధితులకు అందిస్తున్న సహాయం గురించి సిబ్బందిని ప్రశ్నించారు. మహిళల సమస్యల పరిష్కారంలో సఖి కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నెపర్తి జ్ఞానసుందర్ కు ఘన సన్మానం

సూర్యాపేట టౌన్ మార్చి 31 (పల్లె వెలుగు):



తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన అన్నెపర్తి జ్ఞాన సుందర్ ను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జ్ఞాన సుందర్ నాలుగోసారి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరక్క సంజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా దాసు, బోప్పని శ్రీకాంత్, సల్వాది మల్లయ్య, బోల్లెద్దు జీవరత్నం,వల్లమల్ల ప్రకాష్, భార్గవ్,ఏసుదాసు, గాలి వికాస్, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై సుమోటగా కేసు నమోదు చేయాలి

**ఎమ్మెల్యే పార్థసారథి పై యాభై లక్షల రూపాయలు లంచం ఆరోపణల పై విచారణ జరపాలి. ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేయాలని.**

**ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ డిమాండ్.**

**ఆదోని (పల్లె వెలుగు): (పల్లె వెలుగు):**



తన బిల్డింగ్ కట్టడానికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి యాభై లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశాడని, అడ్వాన్స్ గా పది లక్షల రూపాయలు ఇచ్చానని ఆరోపించిన టిడిపి సీనియర్ నాయకుడు సౌదీ రౌఫ్ ఆరోపణలను సుమోటోగా స్వీకరించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేసు నమోదు చేసి లై డిటెక్టర్ పరీక్షల ద్వారా నిజ నిర్ధారణ చేయాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి డిమాండ్ చేస్తోంది. ఈ విషయమై రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ, మంత్రులు మరియు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాను.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ తో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే మరో వైపు ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి పై వరుసగా అవినీతి ఆరోపణలు వస్తుండటం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. తన సొంత స్థలం అయిన బిజెపి కార్యాలయం పక్కనే సౌదీ రౌఫ్ మేడ కడుతున్నా ఇంతవరకు అది ప్లాన్ కు మించి కడుతున్నారని ఇంతవరకు అభ్యంతరం చెప్పని ఎమ్మెల్యే పార్థసారధి ఇప్పుడు అభ్యంతరం వ్యక్తం చేయడం అనుమానాలకు తావిస్తున్నది. కావున లైవ్ డిటెక్టర్ పరీక్షలో తనను తాను నిర్దోషిగా నిరూపించుకోవడానికి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థ సారథి సిద్ధపడాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో యం.హెచ్. పి. యస్. రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్,రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, యం. హెచ్. పి. యస్. నాయకులు షకీల్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లకు జీతాలు పెంచాలి







**సిఐటియు పట్టణ కమిటీ నాయకులు డిమాండ్**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి లకు జీతాలు పెంచాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రాజెక్టు కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా మన ఆదోని ప్రాజెక్ట్ కార్యాలయం ముందు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జీతాలు వెంటనే పెంచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని సిడిపిఓ డిల్లేశ్వరి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటమ్మ, సిఐటియు నాయకులు తిప్పన్న జె. రామాంజనేయులు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు వరలక్ష్మి సరోజ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారం కు రాకముందు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేయాలని ఇప్పటికీ 22 నెలలు కావస్తున్న అంగన్వాడీలకు మాత్రం వేతనం పెంచడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కావున కూటమి ప్రభుత్వం వెంటనే ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు పెంచుతామన్న వేతనాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని మే నెలలో వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ లీడర్లు పద్మ, కరుణ సోమక్క, తదితరులు పాల్గొన్నారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ గోదాములపై కలెక్టర్ సమీక్ష

**- రబీ సీజన్‌కు వడ్ల నిల్వపై ప్రత్యేక దృష్టి**

**- భద్రత, తేమ నియంత్రణపై సూచనలు**

**- రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలు**

**మల్లాపూర్, మార్చి 31 (పల్లె వెలుగు):**



మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న గోదాములను పరిశీలిస్తూ రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి వడ్ల నిల్వ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాముల సామర్థ్యం, భద్రతా ప్రమాణాలు, తేమ నియంత్రణ వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. వడ్లను సురక్షితంగా నిల్వ చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిల్వ సమయంలో ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో వడ్లు నిల్వ చేయడానికి అనువైన గోదాములను గుర్తించాలని మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావుకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిల్వ సదుపాయాలను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సమన్వయంతో పనిచేస్తే ధాన్యం నిర్వహణ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, తహసీల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం : ఐద్వా

**నకిరేకల్, మార్చి 31: (పల్లె వెలుగు):**



మహిళా సంఘాలకు స్త్రీ నిధి ద్వారా వడ్డీ లేని రుణాలు వెంటనే అందించాలని ఐద్వా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు బహురోజు ఇందిరా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ ప్రాంతంలో.. మహిళా సంఘాలకు స్త్రీ నిధి ద్వారా వడ్డీ లేని రుణాలు వెంటనే అందించాలని ఐద్వా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు బహురోజు ఇందిరా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ ప్రాంతంలో ఐద్వా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వాటిని విస్మరించడం శోచనీయమన్నారు. మహిళలు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళా సమస్యల పరిష్కారంలో ఐద్వా ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు. స్త్రీ నిధి రుణాలు వడ్డీ లేకుండా ఇస్తామని ప్రకటించినప్పటికీ అమలులో అధిక రుసుములు, షరతులు విధిస్తున్నారని విమర్శించారు. ఒక సంఘం సభ్యురాలు వాయిదా చెల్లించకపోయినా ఇతర సంఘాలకు రుణాలు నిలిపివేయడం సరికాదన్నారు. పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, మహిళల హక్కులు పరిరక్షించాలంటే ఐద్వా సభ్యత్వంలో చేరి సంఘటితంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు పద్మ, కళ్యాణి, శ్రావణి, మరియమ్మ, కమిని, అనూష, ముత్తమ్మ, ప్రజా సంఘాల నాయకులు వి.కృష్ణ, నర్సింహ, తాజేశ్వర్ పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు చేదుడు

**ఆపద్బాంధవుడు కాంట్రాక్టర్ బసవరాజు.**



**ఆదోని (పల్లె వెలుగు):**



మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో పేదింటి గవి గట్టు తిమ్మక్క మనవరాలు వుసేనమ్మ పెళ్లికి 20000 రూపాయలుపెళ్లి కానుక కిట్టు పెళ్లి ఖర్చు నగదు 5000 రూపాయలు అందజేసిన వైఎస్ఆర్సిపి కాంట్రాక్ట్ బసవరాజు. ఈ కార్యక్రమంలో 1. వార్డు మహమ్మద్ పెళ్లి కానుకగా 1000 రూపాయలు, వైయస్సార్సీపి నాయకుడు హరున్ పెళ్లి కానుకగా వేయి రూపాయలు, వైయస్సార్సీపి నాయకుడు నాగరాజు గౌడ్ అన్నదాన కార్యక్రమానికి50 కిలోల సన్న రైస్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వైస్ సర్పంచ్ కరేపాకు తిక్కయ్య, వోన్నూరు వలి, సలాం, శివయ్య,అల్లప్ప, కే రామరెడ్డి,వీరారెడ్డి, చిన్నన్న, చిన్న హనుమంత రెడ్డి, పూజారి హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు సాగునీరు అందించాలి: హరీష్ రావు విజ్ఞప్తి

**- అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి 1.5 టీఎంసీల పంపింగ్‌కు నిర్ణయం**

**- సిద్దిపేటలో 50 వేల ఎకరాల పంటలకు ఊరట**

**హైదరాబాద్, మార్చి 31 (పల్లె వెలుగు):**



యాసంగి పంట కాలం పూర్తయ్యేంత వరకు రైతులకు నిరంతర సాగునీరు అందించాలనే లక్ష్యంతో అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌కు అదనంగా 1.5 టీఎంసీల నీటిని పంపింగ్ చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం సిద్దిపేట నియోజకవర్గ రైతులకు పెద్ద ఊరటనిచ్చింది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రైతుల సమస్యలను వివరించారు. యాసంగి పంట కాలం పూర్తయ్యే వరకు నీటి సరఫరా కొనసాగించాల్సిన అవసరాన్ని వివరించుతూ లేఖను అందజేశారు. గత ఐదు సంవత్సరాలుగా రంగనాయక సాగర్ కాల్వల ద్వారా సాగునీరు అందించడం వల్ల సిద్దిపేట నియోజకవర్గంలో పంట దిగుబడులు గణనీయంగా పెరిగాయని హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. ప్రతి ఏడాది సాగు విస్తీర్ణం పెరుగుతూ రైతులకు మంచి లాభాలు కలుగుతున్నాయని వివరించారు. ఈ ఏడాది సుమారు 50 వేల ఎకరాల్లో పంట సాగులో ఉందని, ప్రస్తుతం రంగనాయక సాగర్‌లో కేవలం 1 టీఎంసీ నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటికే 2.4 టీఎంసీల నీటిని పంపింగ్ చేసినప్పటికీ, యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందించాలంటే ఇంకా 1.5 టీఎంసీల నీరు అవసరమని లేఖలో వివరించారు. సాగునీటి కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని, గత సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా నీటి సరఫరా నిరంతరం కొనసాగించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంటనే ఇరిగేషన్ అధికారులకు నీటిని పంపింగ్ చేయాలని ఆదేశించారు. యాసంగి పంట కాలం ముగిసే వరకు సాగునీటి సరఫరా కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో సిద్దిపేట ప్రాంత రైతులకు పెద్ద ఉపశమనం లభించింది. పంటల రక్షణకు అవసరమైన నీటి అందుబాటు పెరగడంతో రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల దృష్ట్యా చర్యలు తీసుకుంటోందని అభిప్రాయపడుతున్నారు.

# కాల్వ శ్రీరాంపూర్‌లో ఆశ కార్యకర్తల రాస్తారోకో

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 30 : (పల్లె వెలుగు):**



తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు కాల్వ శ్రీరాంపూర్ లో ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలకు రూ. 8000 వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 పారితోషికం వెంటనే అమలు చేయాలన్నారు. ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. తాండ్ర శారద, భూలక్ష్మి, మౌనిక, సునీత, సరోజన, వరలక్ష్మి, స్వప్న, రాధ, కృష్ణవేణి, స్వరూప, వాసవి తోపాటు తదితరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం, బీఆర్ఎస్ నాయకుడు కూకట్ల నవీన్ రాస్తారోకోలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసద్గురు నరసావదూత స్వామి ఆరాధన మహోత్సవాలు

ఆర్.టి.ఐ బసవరాజు ఆదోని డివిజన్



ఆదోని (పల్లె వెలుగు): మార్చ్ 31:

ఆదోని మండల పరిధిలోని కపటి, నాగలాపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ సద్గురు నరసావదూత స్వామి వారి 38వ ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నారు. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర చైత్రమాస బహుళ చతుర్దశి బుధవారం నాడు ఈ వేడుకలు జరగనున్నాయని శిష్య బృందం మంగళవారం ఒక ప్రకటన ద్వారా .కార్యక్రమ వివరాలు మీడియాకు వెల్లడించారు.(బుధవారం హంపాయ పౌర్ణమి చతుర్దశిని పురస్కరించుకుని సా,,గం,,6 ల నుండి గురు పుత్రులచే ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం రాత్రి గం,,9లకు వినాయక పూజ,గురుపూజ, ఆరాధన మరియు కలశ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. మరుసటి రోజు గురువారం ఉ,,గం,,6లకు గురుపూజ, తీర్థ ప్రసాద వితరణ మరియు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ వేడుకల్లో నాగలాపురం గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.దివంగత ప్రముఖులు నాగలాపురం పెద్ద మారన్న, పెద్ద కోతిలి లక్ష్మన్న, మండగిరి చౌడప్ప,ఆరెకల్ ఆంజనేయల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో శిష్య బృందం సభ్యులు కట్టమీద సుంకన్న, పెద్ద లింగారెడ్డి,మల్లికార్జున, ఆరెకల్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల విగ్రహాలకు రక్షణ కల్పించాలి

ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన జిల్లా అధికార ప్రతినిధి దేశాయి గురు రాజ్




ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 31

ఎమ్మిగనూరు పట్టణ తహసీల్దారు కి బిజెపి జనతా వారధి జిల్ల కో కన్వీనర్, జిల్ల అదికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ మరియు బిజెపి నాయకులు ప్రముఖ న్యాయవాది ఉరుకుంది వినతి భారతీయ జనతా పార్టి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో బాగంగా బిజెపి రాష్ట్ర అద్యక్షులు మాధవ్ అదేశాలమేరకు మరియు ఓబిసి మూర్ఛా రాష్ట్ర అద్యక్షులు శ్రీ గోపి శ్రీనివాస్ సూచనలమేరకు రాష్టం లో దాదపుగా నాలుగు లక్షలా యాబైవేల ఎకరాల దేవాదాయ భూములు ఉన్నాయి కానీ గత వైఎస్సార్ ప్రభుత్వం చేసిన తప్పిదాలవలన అందులో లక్ష యాబై వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యక్రాంతం అయినట్లు సమాచారం ఉంది. ఈ అన్యాక్రాంతమైన దేవదాయ భూముల మీద సమగ్ర విచారణ జరిపి బాద్యులైన వారిమీద కఠిన చర్యలు తీసుకొవాలని కోరారు. అలాగే ఏవైతే దేవదాయభూములు దీర్ఘకాలికంగా ఒకరికే లీజుకు ఇచ్చారో అలాంటివాటిని రద్దుపరచి స్వల్పకాలిక లీజులను ఇవ్వవలసిందిగా కొరారు. ఈ దేవదాయభూముల వలన వచ్చే రాబడిని సంబందిత దేవాదాయాలకే చెందేవిధంగా అలాగే ఆ దేవాలయాల నిర్వహణ కర్చులకు నిత్యపూజలకు ఉపయోగించే విదంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న పురాతన కోతులబావి శ్రీ భక్తంజినేయ స్వామి దేవాలయం స్థలము విషయంలో కమిషనర్ దుర్మార్గంగా విగ్రహాలను పడగొట్టి కంచెను ధ్వశీసం చేసి దేవాలయానికి అడ్డంగా బండలు పాతించి హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ప్రవర్తించటం చాలా బాధాకరం కాబట్టి తక్షణమే దేవాలయానికి అడ్డంగా పాతిన బండలు తీసేవిధంగా తక్షణమే అదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్ల ఉపాధ్యక్షులు బి యల్ నారాయణ ఎమ్మిగనూరు రురల్ మండలాద్యక్షులు కురువ బడేసాబ్ , ఎమ్మిగనూరు టౌన్ బాలాజీ, నందవరం మండల కె శివ, మిట్టసోమపురం సినియర్ నాయకులు రామలింగప్ప, తిమ్మాపురం పెద్దయ్య, బనవాసి కర్ణ, గని, మినల్గా మరియు సోషియల్ మీడియా కన్వీనర్ దండు వీరేశ్ పాల్గొన్నారు.

# రూ.331.99 కోట్లతో కేయూ బడ్జెట్

రామచంద్రం హనుమకొండ చౌరస్తా, మార్చి 30: (పల్లె వెలుగు):




కాకతీయ విశ్వవిద్యాలయం 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.331.99 కోట్లతో అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించింది. సోమవారం సెనెట్‌హాల్‌లో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 41వ అకాడమిక్ సెనెట్ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి వీ రామచంద్రం, అకాడమిక్ సెనెట్ సభ్యుల సమక్షం లో అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్ విభాగాల డీన్, దూరవిద్యాకేంద్ర సంచాలకుడు, పాలకమండలి స భ్యుడు ఆచార్య బీ సురేశ్‌లాల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సంవత్సరానికి రూ.331.99 కోట్లతో అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించింది. సెనెట్‌హాల్‌లో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆర్ట్స్ విభాగాల డీన్, దూరవిద్యాకేంద్ర సంచాలకుడు, పాలకమండలి స భ్యుడు ఆచార్య బీ సురేశ్‌లాల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

# మంత్రులను కలిసిన టిడిపి యువ నాయకులు శ్రీకాంత్ చౌదరి




ఆదోని (పల్లె వెలుగు): మార్చ్ 31:

కర్నూలు జిల్లాలో మంగళవారం ఉదయం మంత్రులు పర్యటించారు. ముందుగా మంత్రులు ఒక ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మరొకరు స్థానిక జిల్లా మంత్రి టీజీ భరత్ ను స్థానిక అతిథి గృహంలో జిల్లా టిడిపి యంత్రాంగం కలవడం జరిగింది. ఇందులో భాగంగానే ఆదోనికి చెందిన టిడిపి యువ నాయకులు శ్రీకాంత్ చౌదరి ఇద్దరు మంత్రులను కలిసి బొకేలు అందించి స్వాగతం పలికారు. కొంతసేపు జిల్లా రాజకీయాల గురించి ఆయన మంత్రులతో చర్చించినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు శ్రీకాంత్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ప్రతి ఒక్కరు కూడా ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటికే టిడిపి బలంగా ఉందని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కూడా సైనికులుగా కృషి చేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఇదే విషయాన్నితాను మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని, అందుకు మంత్రులు కూడా అందరూ సమిష్టంగా ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ లేదని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఇటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో వ్యాపారవేత్తలు కూడా అభివృద్ధిలో భాగం కావాలన్నారు. త్వరలోనే తాను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మరియు నారా లోకేష్ ను కలుస్తున్నట్లు పేర్కొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు తప్పవు

మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దు.

ప్రయాణికులను సురక్షిత గమ్యం చేర్చడం డ్రైవర్ బాధ్యత. ఎస్పీ కె నరసింహ

సూర్యాపేట క్రైమ్ మార్చి 31 (పల్లె వెలుగు):



మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలు శిక్షలు తప్పదని ఎస్పీ కె నరసింహ హెచ్చరించారు. మంగళవారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట ట్రాఫిక్, పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి కుడకుడ వెళ్లి రోడ్డు నందు ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, టాక్సీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రహదారి నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని, డ్రైవర్ బాధ్యతగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలని అన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేస్తూ, కాలినడకన వెల్లు వారిని గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. టాక్సీ, ఆటో డ్రైవర్లు చక్కని యూనిఫామ్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టి రవాణా చేయకూడదని అన్నారు. డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేయలేక ప్రమాదాల బారిన పడతారని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని జైలుకు పంపడం, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది, ఏప్రిల్ 1వ తేదీ నుండి నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని అన్నారు, వాహనం నడుపుతున్న వ్యక్తికి జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు. సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేస్తూ, కాలినడకన వెల్లు వారిని గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. టాక్సీ, ఆటో డ్రైవర్లు చక్కని యూనిఫామ్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టి రవాణా చేయకూడదని అన్నారు. డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేయలేక ప్రమాదాల బారిన పడతారని సూచించారు.డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణం చేసే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షితం, నిదానంగా వాహనాలను నడుపుతూ ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరాలని సంతోషంగా జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ ఇన్స్ పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ రామారావు, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు, ఐలయ్య, స్థానిక పౌరులు ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతన్నకు అపార నష్టం



కుభీర్, మార్చ్ 31: (పల్లె వెలుగు):

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో సోమవారం రాత్రి బలమైన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం రైతన్నలకు కన్నీరు మిగిల్చింది. కుభీర్ తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం కురిసిన వర్షానికి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన మొక్కజొన్న, జొన్న, నువ్వు పంటలతోపాటు కూరగాయ పంటలు దెబ్బతినండంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి.. కష్టపడి పండించిన పంటలు కండ్ల ముందే నేల వాలడంతో మండల రైతాంగం లబోదిబో మంటున్నారు. అల్పపీడనం ప్రభావంతో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో గోడ్సరా, గోడపూర్, సాంగ్వి గ్రామాలలో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. నిగ్వా, పల్సి, పార్డి కె, పార్డి బీ, దొడర్న, దాని అనుబంధ తండాలు, సిరిపెల్లి గిరిజన తండాలు, బెల్గాం, చాత, కుప్టి, వర్ని, మలేగాం, సోనారి, గోడాపూర్, గోడ్సేరా, సాంగ్వి, సిరిపెల్లి హెచ్ తదితర గ్రామాల్లో గాలి వర్ష తీవ్రతకు చేతికి వచ్చిన పంటలు నేల రాలిపోయాయి. అకాల వర్షానికి నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇంత జరిగినా ఏ గ్రామానికి ఇంతవరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వెళ్లి ఫీల్డ్ విజిట్ చేయకపోవడం పట్ల ఆయా గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం 12:00 దాటుతున్న క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటించక పోవడంపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన పంట వివరాల నివేదికలు తయారుచేసి జిల్లా అధికారులకు అందించి పరిహారం అందించాలని మండల రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారిణి సారికను వివరణ కోరగా చాలా గ్రామాలలో జొన్న, మొక్కజొన్న పంటలు గాలులకు నేలవాలి నట్లు ప్రాథమిక అంచనాకు వచ్చాం. మండలంలోని ఏఈఓ లను ఫీల్డ్ విజిట్ చేసి నివేదికను పంపమని చెప్పామని సాయంత్రం వరకు ప్రాథమిక అంచనా రిపోర్టును ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.

# సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలి

శ్రీరాంపూర్, మార్చి 31 : (పల్లె వెలుగు):



సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని, కార్మికులపై విజిలెన్స్ పేరుతో వేధింపులు మాను కోవాలని, సింగరేణిలోని కుంభకోణాలు, అవినీతి అక్రమాలపై సీబీఐ, సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సో మవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎ దుట టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు ధ ర్నా చేశారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ ఆధ్వర్యంలో కార్మికులు, నాయకులు జీఎం ఆఫీస్‌కు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని, కార్మికులపై విజిలెన్స్ పేరుతో వేధింపులు మాను కోవాలని, సింగరేణిలోని కుంభకోణాలు, అవినీతి అక్రమాలపై సీబీఐ, సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సో మవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎ దుట టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు ధ ర్నా చేశారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ ఆధ్వర్యంలో కార్మికులు, నాయకులు జీఎం ఆఫీస్‌కు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్ర ధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు సమస్యల పరిష్కారం కోసం జీఎం శ్రీనివాస్ కు వినితి పత్రం అందించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ పొందే సంస్థగానే చూస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది, భట్టి విక్రమార్కలు సంస్థను వారి జేబు సంస్థలాగా చూస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. వెంటనే మడికల్ బోర్డు ఏర్పాటు చే యాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో 113 మెడికల్ బోర్డులు ఏర్పాటు చేసి, 1391 మం దికి కారుణ్య ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, టీబీజీకేఎస్‌కే దక్కుతుందన్నారు.తెలంగాణ పర్యాటకం కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, టీబీజీకేఎస్ కేంద్ర కార్యదర్శి పానగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్‌రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యుడు వెంకటరమణారెడ్డి, బ్రాంచ్ కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, గొర్ల సంతోష్, బుస్స రమేశ్, గోవిందుల రమేశ్, లాలా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, పిట్ కార్యదర్శులు దుర్గం రవి, బానోత్ రాజునాయక్, గడ్డం మల్లయ్య, వికాస్, జైపాల్‌రెడ్డి, గోపాల్, వంగ తిరుపతి, రాజ్‌కుమార్, తిరుపతిరావు, వినయ్, బీఆర్ఎస్ నాయకులు ప్ర శాంత్, కాటం రాజు, దేవయ్య, బిరుదు శ్రీనివాస్, తిరుమల్‌రావు, జగదీశ్ తదితరులుఉ పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com